# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 11, ఏప్రిల్ 2025 | 16 పేజీలు


## రాజీవ్ యువ వికాసంతో స్వయం ఉపాధి



16లో.. కలెక్టర్ తేజస్ నంద్ లాల్

2లో..



### యాసంగి సీజన్ ముగుస్తున్నా...

# అరకొరగానే రైతు భరోసా

- ఎకరం భూమి ఉన్న రైతులకు కూడా జమ కాని నిధులు
- ప్రభుత్వం ప్రకటించిన గడువు పూర్తి
- యాదాద్రి భువనగిరి జిల్లాలో నిలిచిన రూ.50కోట్ల బకాయి నిధులు
- పెట్టుబడి సహాయం కోసం అన్నదాతలకు తప్పనితిప్పలు

భువనగిరి, ప్రభాతవార్త : అదును దాటి పోయిన .. సీజన్ ముగస్తున్నా ... పెట్టుబడి సహాయం అరకొరగా పంపిణీ చేయడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేకమంది అన్నదాతలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. గత ప్రభుత్వంలో ఎకరాకు రూ.5వేల చొప్పున రైతు బంధు స్కీం కింద నిధులను పంపిణీ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బందు స్థానంలో రైతు భరోసా కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టి ఎకరాకు రూ.6వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు పచ్చజెండా ఊపింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి యాసంగి పంట కాలం ముగిసి పంటలు కోతకు వస్తున్నా నేటికి యాదాద్రి జిల్లాలో వేలాదిమంది రైతులకు రైతు భరోసా నిధులు జమకు నోచుకోలేదు. వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 325 రెవెన్యూ గ్రామాల పరిధిలో గల రూ.2,81,464 మంది రైతులకు సుమారుగా..

- నల్లగొండ రీజియన్‌కు 152 బస్సులు
- సూర్యాపేట, నల్లగొండలో చార్జింగ్ పాయింట్స్
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు బస్సు డిపోలు
- తీరనున్న బస్సుల కొరత
- కొనసాగుతున్న డ్రైవర్ల శిక్షణ
- త్వరలో రోడ్డుపైకి రానున్న ఎలక్ట్రిక్ బస్సులు

2లో..




# ఎలక్ట్రిక్ బస్సులు వచ్చేశాయ్

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) :

ప్రజల అవసరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కంప్యూటర్ యుగంలో మానవులు యంత్రాల మాదిరిగా పనిచేయాల్సిన పరిస్థితి నెలకొంది. నిత్యం ఎన్నో పనులతో బిజీగా ఉంటున్నారు. ఉదయాన్నే ఇంటి నుండి వెళ్తే పనులు ముగించుకొని తిరిగి సాయంత్రం, రాత్రి లోపు ఇంటికి చేరాలి. ఈ క్రమంలో మానవుల జీవితం యాంత్రికరణమైంది. ఈ క్రమంలోనే ప్రజల అవసరాలకు తగిన విధంగా ప్రభుత్వం ఆర్టీసీ బస్సులను నడుపుతుంది. ప్రజల సౌకర్యం నిమిత్తం గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు బస్సులను నడుపుతున్నారు. పూర్తిస్థాయిలో ఆదాయం లేని గ్రామాలను పక్కనపెట్టి ఆదాయం వస్తున్న గ్రామాలు, పట్టణాలకు మాత్రం బస్సులు నడుపుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వము మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో రద్దీ తీవ్రమైంది. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కాలు పెట్టే సందు లేకుండా ప్రయాణికులు ప్రయాణిస్తున్న సంగతి తెలిసిందే. 6 గ్యారెంటీలలో భాగంగా 2023 డిసెంబర్ 9న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ ప్రాంగణంలో మహాలక్ష్మి పథక ప్రారంభానికి శ్రీకారం చుట్టారు.

### వరకట్న వేధింపులతో

# యువతి ఆత్మహత్య

- యువతి భర్త ఆత్మహత్యాయత్నం
- విషమించిన ఆరోగ్య పరిస్థితి
- మెరుగైన వైద్య సేవల కోసం గాంధీ ఆసుపత్రికి తరలింపు

రామన్నపేట,ఏప్రిల్ 10ప్రభాతవార్త : వరకట్న వేధింపులతో ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని నీదాన్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నిదాన పెల్లి గ్రామానికి చెందిన జినుకల ఆంజనేయులు కు బొబ్బిలి మల్లయ్య కూతురు కావ్యను ఇచ్చి వివాహం చేశారని తెలిపారు.



2లో..

# యాసంగి సీజన్ ముగుస్తున్నా... అరకొరగానే రైతు భరోసా

మొదటిపేజీ తరువాయి

రూ.363,99,40,067లను రైతుల ఖాతాలో జమ చేయాల్సి ఉన్నట్లు జిల్లా అధికారులు సీజన్‌కు ముందే ప్రభుత్వానికి ఒక అంచనా నివేదిక పంపించారు. కాగా ... ఇప్పటి వరకు కేవలం 1,88,526 మంది రైతులకు రూ.174,11,17,904లు రైతు భరోసా నిధుల కింద రైతుల ఖాతాలో జమ చేశారు. ఏదైనా ఒక సర్వే నెంబర్‌లో ఉండాల్సిన విస్తీర్ణం కంటే సెంటు భూమి ఎక్కువ ఉన్న సదరు సర్వే నెంబర్‌లోని రైతులందరికి రైతు భరోసా నిధులు అందకుండా పోయాయి. ఈ సమస్యను అధిగమనించమని అనేకమంది జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల చుట్టూ తిరిగినా విస్తీర్ణంలో ఉండాల్సిన వాస్తవ భూములను నమోదు చేయకపోవడమే కాకుండా రైతుల దరికి చేరాల్సిన రైతు భరోసా నిధులు నేటికి జమకు నోచుకోవడం లేదని పలువురు అన్నదాతలు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. ప్రస్తుతం అడ్డగూడూరు మండలంలో 82,89 రైతులకు 8,80,80, 027, ఆలేరు మండలంలో 9435 మంది రైతులకు 8,08,87,347, ఆత్మకూరు మండలంలో 11195 మంది రైతులకు 12,21,69, 988, గుండాల మండలంలో 11,856 మంది రైతులకు గాను 11,43,24,056లు, మోత్కూరు మండలంలో 8203 మంది రైతులకు గాను 8,71,73, 324లు, భూధాన్‌పోచంపల్లి మండలంలో 457 మంది రైతులకు గాను 6,03,34,130లు, భువనగిరి మండలంలో 14,648 మంది రైతులకు 12,29,49,388, బీబీ నగర్ మండలంలో 9014 మంది రైతులకు 6,50,88,306, చౌటుప్పల్ మండలంలో 12,961 మంది రైతులకు గాను 13,57,59,298, నారాయణపురం మండలంలో 14,399 మంది రైతులను గాను 13,01,32,087లు, రామన్నపేట మండలంలో 13,563 మంది రైతులకు గాను 12,76, 47,136లు, వలిగొండ మండలంలో 19,305 మంది రైతులకు గాను 18,54,85, 943లు, బొమ్మలరామారం మండలంలో 11,379 మంది రైతులకు 7,78,53,617, మోటకొండూరు మండలంలో 9259 మంది రైతులకు గాను 11,03,42,992, రాజాపేట మండలంలో 11,837 మంది రైతులకు గాను 10,90,80,324లు, తుర్కపల్లి మండలంలో 13,656 మంది రైతులకు గాను 9,84,96,326, యాదగిరిగుట్ట మండలంలో 9,068 మంది రైతులకు గాను 7,93,13, 615లు రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాలో జయ అయ్యాయి. మరో రూ.80వేల పైచిలుకు రైతులకు సుమారుగా రూ.50కోట్ల నిధులు రైతుల ఖాతాలో జమ కావాల్సి ఉంది. అదే 2024 -25 యాసంగి సీజన్‌లో 2,81,464 మంది రైతులను గాను సుమారుగా 322.32 కోట్ల నిధులు రైతు భరోసా నిధుల కింద జమ అయినట్లు సమాచారం. కాగా ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సాంకేతిక కారణాలతో రెండు ఎకరాల రైతులకు నిలిచిపోయిన రైతు భరోసా నిధులను జమ చేయడంతో పాటు బకాయి నిధులను సకాలంలో విడుదల చేసి అన్నదాతలకు ఆర్థికంగా చేయూత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వరకట్న వేధింపులతో యువతి ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి

వారికి ఇద్దరు కొడుకులు ఉన్నారని, వారం రోజుల క్రితం నుంచి మృతురాలు కావ్యాను భర్త ఆంజనేయులు అదనపు కట్నం కోసం వేధించేవాడని, ఈ నెల 8వ తారీకు కావ్యను భర్త కొట్టి ఇంటి నుండి వెళ్లగొట్టాడని, ఈ వేధింపులు భరించలేక మానసిక వేదనకు గురైన కావ్య గురువారం ఉదయం ఎవరూ లేని సమయంలో నిదానపెళ్లిలోని తమ వ్యవసాయ బావి వద్దకు వెళ్లి అక్కడే ఉన్న పశువుల దొడ్డిలో చున్నీతో పైపుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి తండ్రి బొబ్బిలి మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు స్థానిక ఎస్సై తెలిపారు. ఇదిఇలా ఉండగా మృతురాలి భర్త జినుకుల ఆంజనేయులు గురువారం భార్య కావ్య ఆత్మహత్య విషయాన్నీ తెలుసుకుని గడ్డి మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి బంధువులు తరలించిన పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్య సేవలు నిమిత్తం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు

# తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్. భవిష్యత్తు మనదే



నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఏప్రిల్ 10

తెలంగాణ ప్రజల కల సాకారం చేసింది తెలంగాణ సాధించింది కేసీఆర్ అని, ప్రజల ఆకాంక్ష అభివృద్ధి బీఆర్ఎస్ కే సాధ్యమని మాజీ జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. గురువారం నార్కట్ పల్లి ,చిట్యాల మండలాల ముఖ్య బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 27న వరంగల్లో జరిగే బి ఆర్ ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు, నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని, తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పోరాటం, పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమం, ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారుకోరారు. త్యాగాలు పోరాటాల ద్వారా తెలంగాణ సాధించిన కేసీఆర్ దేనిని ,25 ఏళ్ల పాటు ప్రజల ఆకాంక్ష మేరకు బీఆర్ఎస్ కేసీఆర్ కృషి చేశారని పేర్కొన్నారు .ప్రతి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి మరువలేనిదని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం మహిళ రంగానికి ప్రాధాన్యత కల్పించిన ఘనత మన కేసీఆర్ దేనని తెలిపారు .బిఆర్ఎస్ రజితోత్సవ బహిరంగ సభను స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచులు బండ రాంరెడ్డి, కర్ణాటి ఉపేందర్, అలుగుబెల్లి సత్తిరెడ్డి, యానాల అశోక్ రెడ్డి, ఎడమ శేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు మేకల రాజిరెడ్డి, దుబ్బాక శ్రీధర్, చిరుమర్తి యాదయ్య, దోసపాటి విష్ణుమూర్తి, బొబ్బలి మల్లేశం, పనస వెంకటయ్య, కట్టంగూరు సత్తయ్య గౌడ్, బొబ్బలి దేవేందర్, మంద సుధాకర్, ఈద నరసింహ, జినుకల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు .

# ఎలక్ట్రిక్ బస్సులు వచ్చేశాయ్

మొదటిపేజీ తరువాయి

నాటినుండి బస్సులు మహిళలతో కిక్కిరిసిపోతున్నాయి. ఆధార్ కార్డు చూపించి మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను కూడా పెంచారు. ట్రిప్పులు పెంచారు. ప్రయాణికుల ప్రయాణానికి సౌకర్యంగా ఉండేలా ప్రభుత్వము, ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఒకవైపు ఆర్టీసీ బస్సులు, ప్రజల సౌకర్యార్థం ట్రిప్పుల సంఖ్యను పెంచుతున్న ప్రభుత్వము, అధికారులు మరో అడుగు ముందుకు వేసి ఎలక్ట్రిక్ బస్సులను కూడా ప్రయాణికులకు అందుబాటులోకి తెచ్చారు. తెలంగాణ ఆర్టీసీ కార్పొరేషన్ లో ప్రభుత్వము వినూత్న పథకాలకు శ్రీకారం చుడుతూ అమలుకు చర్యలు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలోనే మరో పథకానికి అంకురార్పణ చేసింది. ఎలక్ట్రిక్ బస్సులను నడిపేందుకు నిర్ణయించి రాష్ట్రంలోని పలు రీజియన్లకు బస్సులను కేటాయించింది. బస్సుల సంఖ్య పెరగడంతో పాటు ప్రయాణికులు ప్రయాణానికి సౌకర్యంగా ఉంటుంది. నల్లగొండ రీజియన్ కు 152 ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వము కేటాయించింది. సూర్యాపేటకు 75, నల్గొండకు 77 బస్సులు కేటాయించారు. ప్రస్తుతము సూర్యాపేట డిపోకు 41 బస్సులు పంపడం జరిగింది. ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కిందుకు సిద్ధమవుతున్నాయి. అత్యాధునిక సాంకేతికతతో తయారుచేసిన ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డుపైకి రానున్నందున బస్సుల సమస్య తీరనుంది. ఎలక్ట్రిక్ బస్సులన్నీ చార్జింగ్ తో నడుస్తాయి. సూర్యాపేట, నల్లగొండ లో చార్జింగ్ పాయింట్ల పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కొంతకాలంగా ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతుంది. తెలంగాణ రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదు నుంచి ప్రధాన నగరాలకు ఈ బస్సులు నడుపుతున్న సంగతి తెలిసిందే. సూర్యాపేటలో చార్జింగ్ పాయింట్ ఏర్పాటు చేయటంతో హైదరాబాద్ నుండి విజయవాడకు వెళ్లే ఎలక్ట్రిక్ బస్సులకు ఛార్జింగ్ పెడుతున్నారు. సూర్యాపేట డిపోకు 75 బస్సులు కేటాయించడంతో కొత్త బస్టాండ్ డిపో ఆవరణలో చార్జింగ్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నారు. నల్లగొండలో కూడా పనులు జరుగుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు బస్సు డిపోలు ఉన్నాయి. కోదాడ, సూర్యాపేట, మిర్యాలగూడ, నల్గొండ, దేవరకొండ, నార్కెట్పల్లి,యాదగిరిగుట్ట బస్సు డిపోలు ఉన్నాయి. త్వరలో ఆయా డిపోల పరిధిలో ఎలక్ట్రిక్ బస్సులు తిరగనున్నాయి. కేటాయించిన ఎలక్ట్రిక్ బస్సులను నల్లగొండ నుంచి సూర్యాపేట, సూర్యాపేట నుండి వరంగల్, ఖమ్మం, నల్గొండ, మిర్యాలగూడ తదితర రూట్లలో నడపనున్నారు. ఈ మేరకు అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఆదాయాన్ని పరిగణలోకి తీసుకొని అందుకు అనుగుణంగా బస్సులను నడిపేందుకు సిద్ధమవుతున్నారు. అత్యాధునిక సదుపాయాలతో ఎలక్ట్రిక్ బస్సులను రూపొందించిన నేపథ్యంలో నడిపేందుకు గాను హైదరాబాదులో గత నెల రోజులుగా డ్రైవర్లకు శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ పూర్తి కాగానే బస్సులను నడిపేందుకు ఆర్టీసీ అధికారులు ప్రణాళికతో సిద్ధంగా ఉన్నారు. ఎలక్ట్రిక్ బస్సులను నడిపేందుకు నైపుణ్యత ,మెలకువలు కలిగిన డ్రైవర్లు అవసరం. ఈ క్రమంలోనే అధికారులు డ్రైవర్లకు పకడ్బందీ శిక్షణ ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వము కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అత్యాధునిక సదుపాయాలతో ఎలక్ట్రిక్ బస్సులను తయారుచేసి ప్రయాణికుల సౌకర్యం నిమిత్తం నడిపేందుకు నిర్ణయించడంతో డ్రైవర్లకు పూర్తిస్థాయి శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ వివిధ రకాల బస్సులను ప్రవేశపెట్టి నడుపుతుంది. ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటుంది. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్, గరుడ, రాజధాని, సూపర్ లగ్జరీ తదితర బస్సులను నడుపుతున్న సంగతి తెలిసిందే. ఇక ఎలక్ట్రిక్ బస్సులు కూడా రోడ్డుపైకి రానున్నాయి. ప్రయాణికుల ఇబ్బందులు తీరనున్నాయి.

# హైందవ భక్తి కళా సమ్మేళణంను విజయవంతం చేయండి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 10

తెలంగాణ తిరుపతిగా విరాజిల్లుతున్న యాదాద్రి లక్ష్మీ నృసింహ స్వామి సన్నిధిలో తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో నిత్య అఖండ హరినామ సంకీర్తన జరగాలని పిలుపునిచ్చారు అన్నమయ్య కళాక్షేత్రం నిర్వాహకులు.సంకీర్తన సాంప్రదాయమే సనాతన ధర్మానికి ఊపిరి అని విశ్వసిస్తూ ఆ సాంప్రదాయాన్ని కాపాడడానికి మే 7న హైద్రాబాదులో ఇందిరాపార్కు వద్ద శ్రీ విజయశంకర్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించనున్న హైందవ భక్తి కళా సమ్మేళణంను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ గురువారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో ఎద్దులపూరి మోహన్ రావు వివిధ గ్రామాల భజనబృందాల నిర్వాహకులతో కలిసి కళా సమ్మేళణం గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు.యాదాద్రి క్షేత్రంలో నిత్య హరినామ సంకీర్తనను చేపట్టాలని డిమాండ్ చేశారు.హిందువులంతా కళా సమ్మేళణానికి వేలాదిగా తరలిరావాలని



పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండలానికి చెందిన వివిధ గ్రామాల భజన బృందాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.నార్కట్‌పల్లి మండల భజన బృందం నల్లగొండ శ్రీనివాస్,గీత,మేడబోయిన మంగ, నెమ్మాని గ్రామానికి చెందిన భజన బృందాలు శ్రీరామాంజనేయ భజన బృందం,శ్రీ సీతారామాంజనేయ లక్ష్మణ సమేత భజన బృందం,శ్రీ సీతారామచంద్రస్వామి భజన బృందం,కొడతల యాదయ్య, గంట్ల లక్ష్మయ్య,బుర్రి సైదులు, నల్లగొండ లక్ష్మీ నారాయణ, కళ్ళం సుజాత, చిన్నతుమ్మలగూడెం గ్రామానినఇ చెందిన ఓం శ్రీ సద్గురు భక్త బృందం కొణతం కృష్ణారెడ్డి, దాసరి పెద్దులు, శ్రీ రామాంజనేయ భక్త బృందం గద్దపాటి ఇందర్, చిప్పలపల్లి గ్రామానికి చెందిన శ్రీ ఆంజనేయస్వామి భక్త బృందం పనసం కబీర్ దాస్, పనసం లింగయ్య,అక్కెనపల్లి శ్రీనివాస భజన మండలి పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్షోత్సవాలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 10

నార్కట్‌పల్లి అంగన్వాడి సెంటర్లో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు.గర్భిణీలకు బాలింతలకు రక్తహీనతకు గల కారణాలు, ఎనీమియా లోపం వల్ల కలిగే,అనర్థాలు,ఎనీమియాను నివారించడానికి తీసుకోవాల్సిన ఆహార పదార్థాల గురించి,ఆరోగ్యం విషయంలో వారికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె.సరిత,ఎఎమ్ గీత,అంగన్వాడీ టీచర్స్ విజయలలక్ష్మి,ఉమా పాల్గొన్నారు.



## భద్రత, రక్షణలో ప్రజల సహకారం అవసరం



హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త

భద్రత, రక్షణ విషయంలో ప్రజలు సహకారం అందిస్తే నేరాల నివారణ పూర్తిస్థాయిలో సాధ్యమవుతుందని హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు అన్నారు. గురు వారం హుజూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో నియోజకవర్గ ఎస్ఐలతో సమీక్ష సమావేశం నిర్వహించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో దొంగతనాలు, నేరాల నివారణకు అవసరమైన సూచనలు, మెళకువలు తెలియజేశారు. దొంగతనాల నివారణలో గ్రామీణ, పట్టణ ప్రజలు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల దొంగతనాల బెడద నుంచి రక్షణ పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామీణ, పట్టణ ప్రజలను దొంగతనాలు, సైబర్ మోసాల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్త లను ఆటో మైక్ ప్రచారం ద్వారా ఆయన తెలియజేసే కార్యక్రమం ప్రారంభించారు. వేసవికాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతాయి కావున ఇంటి ముందు, వరండాల్లో నిద్రించే గ్రామీణ, పట్టణ ప్రజలు ఒంటిపై విలువైన బంగారు ఆభరణాలు ధరించి ఉండవద్దని, వాటిని లాకర్లు లే దా బీరువాలలో భద్రపరుచుకోవాలని తెలిపారు. కుటుంబంతో ఇతర ప్రాంతాలకు, పెళ్లిళ్లకు, శుభకార్యాలకు వెళ్లే విషయం సోషల్ మీడియాల్లో షేర్ చేయవద్దని తె లి పారు. ఇతర ప్రాంతాలకు వెళ్లినపుడు ఇంటి ముందు లైట్ వెలిగి ఉండేలా చూసుకోవాలన్నారు. ద్విచక్ర, కార్లు రోడ్ల మీద పార్క్ చేయకుండా ఇంటి పరిసరాల్లో ఉంచుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అపరిచిత వ్యక్తులతో మాట్లాడే సమయంలో ముఖ్యంగా మహిళలు మెడలో బంగారు వస్తువులు కనపడకుండా కొంగు లేదా ఇతర దుస్తులు కప్పుకొని కనపడకుండా చూసుకుంటే గొలుసులు లాక్కెళ్లే దొంగల నుంచి స్వీయ రక్షణ తీసుకున్నట్లు అవుతుందని అన్నారు. బ్యాంక్ నుంచి ఫోన్ చేస్తున్నట్లుగా అపరిచిత వ్యక్తుల నుంచి కాల్స్ వస్తే స్పందించవద్దని, ఏటిఎం, బ్యాంక్ ఖాతాల నెంబర్లు, ఒటిపిలు చెప్పకూడదని తెలిపారు. ఏదైనా అనుమా నాస్పదంగా ఉన్న విషయం తెలిస్తే డయల్ 100కు కాల్ చేసి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఎస్ఐ ముత్తయ్య,మఠంపల్లి ఎస్ఐ బాబు, గరిడేపల్లి ఎస్ఐ నరేష్,నేరేడుచర్ల ఎస్ఐ రవీంద్రనాయక్,పాలకీడు ఎస్ఐ లక్ష్మీనర్సయ్య,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక కేంద్ర ప్రభుత్వం విధానాలు నశించాలి



హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ చట్టాలు, విధానాలు నశించాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు.గురువారం ఏఐటియుసి అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మహాసభ సిపిఐ కార్యాలయంలో నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడుతూ బిజెపిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక చట్టాలు రూపొందిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన విధానాలను అవలంబిస్తున్నారని విమర్శించారు. అసంఘటితరంగ కార్మికుల సంక్షేమం కోసం కార్మిక సంక్షేమబోర్డును ఏర్పాటు చేయడంతోపాటు ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు రూ.10 లక్ష లు ప్రమాద బీమా వర్తింపజేయాలని, సాధారణ మరణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చదువురాని కార్మికులు సంక్షేమ బోర్డులో సభ్యుడిగా చేరడానికి లేదా సభ్యత్వం రెన్యువల్ చేసుకోవడానికి కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరిగే పరిస్థితి నెలకొని ఉందన్నారు.భవన నిర్మాణ కార్మికుల పెళ్లికానుక మొ త్తం రూ.30 వేల నుంచి రూ.1 లక్షకు, మహిళ కార్మికుల డెలివరీ సహాయం రూ.50 వేలు ఇవ్వాలని కోరారు. జెట్టి ప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ మహాసభలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్,గౌరవ అధ్యక్షులు ఇందిరాల వెంకటేశ్వర్లు,నాయకులు కామళ్ల నవీన్,ఎం.వెంకటేశ్వర్లు,పాలడుగు రాజు,శంభిరెడ్డి పాల్గొన గా మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షునిగా ముడుసు పాపారావు,ఉపాధ్యక్షులుగా దగ్గుపాటి సత్యానందం,భారతం చినపిచ్చయ్య,ప్రధాన కార్యదర్శిగా కామళ్ల ఆనంద్,బండి భాస్కర్,శ్యాంసన్‌లు కోశాధికారిగా బొప్పన రాజు,కమిటి సభ్యులుగా దాసరి వీరస్వామి,జక్కుల రమణ,చింతిర్యాల శ్రీను,చింతమళ్ల వెంకన్న, చినపంగు పుల్లయ్య,జానపాటి అచ్చయ్య తదితరులను ఎన్నుకున్నారు.

## కొనసాగుతున్న అధ్యయనోత్సవాలు



హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్10,ప్రభాతవార్త:

బూరుగడ్డలోని శ్రీ శల్యలీకంద ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవస్థానం లో అధ్యయనోత్సవాలు మూడవరోజు కొనసాగాయి. గురువారం ఆలయంలో నిత్యపూజల తో పాటు అధ్యయ నోత్స వాలలో భాగంగా అర్చకులు ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం బూరుగడ్డ-మాచవరం గ్రామవీధులలో శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి వారికి గ్రామసేవ నిర్వహించారు. తెలంగాణ గ్రామీణ వికాస్‌బ్యాంక్ సిబ్బంది దేవాలయానికి రూ 10 వేలువిలువ చేసే 6 ఫ్యాన్ లను అందజేశారు.కార్యక్రమములో ఆలయచైర్మన్ యరగాని గురవయ్యగౌడ్ ,ఈవో ఎంపీ లక్ష్మణరావు, ధర్మకర్తలు,ఆలయఅర్చకులు హరీష్ కుమారాచార్యులు,బ్యాంక్‌మేనేజర్ వి వెంకటేశ్వర్లు,అకౌంటెంట్ యశోద, ఫీల్డ్‌ఆఫీసర్ బి మహేష్,క్యాషియర్ ఈ అనిల్‌కుమార్, ఆఫీస్ సబర్డినేట్ అబ్దుల్ సత్తార్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విరిగిన విద్యుత్‌లైన్లు త్వరగా పునరుద్ధరించాలి

హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్10,ప్రభాతవార్త:



వేసవికాలంలో అకాలవర్షాలతోపాటు ఈదురుగాలులు వీస్తున్నందున విద్యుత్తు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ ఎస్ఈ ఫ్రాంక్లిన్ ఆశాఖ అదికారులకు సూచించారు.గత రెండు రోజులుగా వీస్తున్న గాలి దూమారానికి మండలంలోని వేపలసింగారం సబ్‌స్టేషన్ కు సప్లయి వచ్చే 33 కెవిలైన్ లో పలుపోల్లు విద్యుత్తు పోల్స్ విరిగి సరఫరాలోఅంతరాయం ఏర్పడింది.లైనుపునరుద్ధరణ పనులను ఎస్ఈ ఫ్రాంక్లిన్ గురువారం పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈదురుగాలులు, గాలిదుమారాలు ఉన్నందున క్షేత్ర స్థాయిసిబ్బంది అప్రమత్తంగా ఉండి వెంటనే స్పందించాలని ఆదేశించారు.పనుల పరిశీలనలో డిఈ వెంకటకిష్టయ్య,ఏఈ రాంప్రసాద్, లైన్‌మెన్ లు,సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం లోడు ట్రాక్టర్ బోల్తా

హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్10,ప్రభాతవార్త:



ధాన్యంలోడు తో వెళ్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తాపడ్డ ఘటన మండలంలోని గోపాలపురం వద్ద గురువారం చోటు చేసుకుంది.ఘటనా స్థలంలో ఉన్న స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పాలకవీడు మండలం బొత్తలపాలెం గ్రామానికి చెందిన భోగాల సతీష్‌రెడ్డి తమ పొలంలో పండిన వరిధాన్యాన్ని హుజూర్‌నగర్ లోని రైస్‌మిల్లు కు ట్రాక్టర్ లో తరలిస్తున్నాడు.ఈ క్రమంలో గోపాలపురం ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలోకి రాగానే లిప్టు గేర్ చేతికి తగిలి ట్రక్కుపైకి లేచింది. దీంతో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ప్రమాదంలో సతీష్‌రెడ్డి కి స్వల్పగాయాలు అయ్యాయి.స్థానికులు 108 కి ల సమాచారం ఇచ్చి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

భువనగిరి రూరల్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి మండలం కూనూరు గ్రామానికి చెందిన నానం నరసింహ (40) రాయగిరి సమీపంలోని రైల్వే ట్రాక్ పై ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం తెలుసుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

మోటకొండూర్ ఏప్రిల్ 10 ప్రభాత వార్త

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన కొండాపురం గ్రామంలో చోటు చేసుకుంది కొండాపురం గ్రామ స్టేజివద్ద గుడ్డేటి నర్సమ్మ (60) బదవారం రాత్రి రోడ్డు దాటుతుండగా భువనగిరి నుండి మోత్కూరు వైపు వెళ్తున్న టి జి 08 డి 2795 నెంబర్ గల కారు డీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ ఐ నాగుల ఉపేందర్ తెలిపారు. కారు డ్రైవర్ ఒరుగంట్ల సూరజ్ పరారిలో ఉన్నట్లు ,నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ,మృతురాలి కుమారుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## జాతీయ రహదారిపై ప్రమాదం పలువురికి గాయాలు



మునగాల ఏప్రిల్ 10 ప్రభాతవార్త

జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు గాయపడిన సంఘటన గురువారం చోటుచేసుకుంది, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మొద్దుల చెరువు గ్రామ సమీపంలో జాతీయ రహదారి వెంట వేగంగా దూసుకొచ్చిన కారు అదుపు తప్పి జాతీయ రహదారి పక్కనే ఉన్న కిలోమీటర్ కొలత రాయిని వేగంగా ఢీకొని ఎగిరిపడి, పక్కనే రోడ్డు వెంట నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడం జరిగింది, ఈ ప్రమాదంలో హైదరాబాదు నుండి కోదాడ వైపు వెళుతున్న ఒకే కుటుంబానికి చెందిన భరత్ ఆయన భాస్వాతిలక్ష్మి ,కుమార్తె దీక్షిత, చిన్న బాబుకు గాయాలు కాగా స్థానికులు 108 అంబులెన్స్ లో వారిని కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు, ఈ ఘటనలో భరత్ ఇద్దరు పిల్లలకు స్వల్ప గాయాలు మహిళకు తీవ్ర గాయాల పాలయ్యారు.

## పిడుగుపాటుకు గేదె మృతి

ఆలేరు ఏప్రిల్ 10 ప్రభాతవార్త



పిడుగుపాటుతో గేదె మృతిపిడుగుపాటుతో గేదె మృతి చెందిన సంఘటన ఆలేరు మండలం మంతపురి గ్రామంలో జరిగినది గ్రామానికి చెందిన పళ్ళ రాజిరెడ్డి వ్యవసాయ బావి వద్ద పాడి గేదపై గురువారం ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి పిడుగు పడి గేదె మృతి చెందిది బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు



## పిడిఎస్ బియ్యం పట్టివేత

గట్టుప్పల్,10ఏప్రిల్,ప్రభాతవార్త:

అక్రమంగా తరలిస్తున్న ప్రజా పంపిణీ రైస్‌ను గట్టుప్పల్ పోలీసులు పట్టుకొని గురువారం కేసు నమోదు చేసుకున్నారు.వారు తెలిపిన వివరాల ప్రకారం వాహన తనిఖీలో భాగంగా తెల్లవారుజామున మర్రిగూడ నుండి గట్టుప్పల్‌వైపు వస్తున్న బోలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, నారాయణపురం మండలం డాకు తండాకు చెందిన కరెంటోత్ ధశరథ అనే వ్యక్తి అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను పట్టుకున్నట్లు ఎస్ఐ గుత్త వెంకటరెడ్డి తెలిపారు. బియ్యంను స్వాధీనం చేసుకొని,కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అట్టి బియ్యంను చండూరు సివిల్ సప్లై అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

# రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిది

*నడిగూడెం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:*

భారత రాజ్యాంగాన్ని పరిరక్షి ంచాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని వి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు.గురువారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు బూతుక్కూరి వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వారి ప్రయత్నాలను తిప్పి తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గ్రామ గ్రామాన రాజ్యాంగం కల్పిస్తున్న హక్కులపై పాదయాత్రలు చేస్తూ విస్తృత ప్రచారం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో అనేక సంక్షేమ పథకాలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు రిక్రూట్మెంట్, మహిళల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి



మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతూ సంక్షేమ పాలన కొనసాగిస్తుందని , దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని ఎస్సీ ల వర్గీకరణ అమలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు తీర్మానం, పేద ప్రజలు మూడు పూటలా అన్నం తినేందుకు సన్న బియ్యం పంపిణీ లాంటి బృహత్తర పథకాలు అమలు చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి చెల్లుతుందని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని కోరారు. అనంతరం కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ఏఎంసీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ లను మండల పార్టీ అధ్యక్షుడు బూతుక్కూరి వెంకటరెడ్డి పార్టీ నాయకులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, నడిగూడెం పిఎసిఎస్ చైర్మన్ కొల్లు రామారావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,దేవపత్తిని రమేష్ ప్రసాద్, బడేటి వెంకటేశ్వర్లు, రామిని విజయవర్ధన్ రెడ్డి, దున్నా శ్రీనివాస్, గడ్డం మల్లేష్ యాదవ్, గుజ్జ ఆంజనేయులు, పల్లా వెంకటరెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండు మహేందర్ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వెంకటరెడ్డి, నలమాద వీరబాబు, భారీ వెంకన్న, నూకపంగు వెంకటేశ్వర్లు,దున్నా రాజు,లంజపల్లి సైదులు, పల్లపు గోపాల్, శ్రీరాముల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ




## కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి



*నడిగూడెం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:*

ప్రభుత్వము రైతుల సంక్షేమ దృశ్య ధాన్యం కొనుగోలు కేంద్రాలు గ్రామాల్లో ప్రారంభిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. మండలంలోని నారాయణపురం గ్రామంలో గురువారము ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. వరి కోతలు పూర్తికావస్తుండడంతో ప్రభుత్వము ముందస్తుగా కేంద్రాలను ప్రారంభించింది అన్నారు. సన్న రకం ధాన్యానికి క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు నుండి ధాన్యము కొనుగోలు చేసుకున్న 48 గంటల్లోపు రైతుల ఖాతాల్లో పైకము జమ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు కొనుగోలు కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. గ్రేడ్ ఏ రకం దాన్యం క్వింటాల్కు 23 20 రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి 2300 రూపాయలు మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరేయ్ గోపాలకృష్ణ, ఏపీఎం రామలక్షి ్మ, మహిళా సమాఖ్య సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం



## సద్వినియోగం చేసుకోవాలి

*మునగాల ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఆంజనేయులు అన్నారు. గురువారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో కొక్కిరేణి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు .అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున గాలి దుమ్ముతో కూడిన వర్షాలు వస్తున్నందున స్థానిక అధికార యంత్రాంగం ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తూ, తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. కొలత యంత్రాలు ,గని బ్యాగులు, ప్యాడి క్లీనర్స్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొక్కిరేణి పిఎసిఎస్ చైర్మన్ చందా చంద్రయ్య, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నారెడ్డి, కొక్కిరేణి లిఫ్ట్

## సిపిఐ మండల మహాసభలను జయప్రదం చేయాలి



*చిలుకూరు ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

ఈనెల 29వ తేదీన జరగనున్న సిపిఐ పార్టీ చిలుకూరు మండల మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు గురువారం మండల కేంద్రంలోని దొడ్డ నరసయ్య భవన్లో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఈ మండల మహాసభలకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సిపిఐ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ పల్లా వెంకట్ రెడ్డి సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ హాజరవుతున్నట్లు తెలిపారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెమిడాల రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండల్ ఎస్కే సాయిబెల్లి ఆంజనేయులు సిరాపురపు శ్రీనివాసరావు ముక్త లక్షీ ్మనారాయణ జయసుధ అలివేలు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనసూర్యమ్మ మరణం బాధాకరం

*(మునగాల ఏప్రిల్ 10 ప్రభాతవార్త*



మండల పరిధిలోని నరసింహులగూడెం గ్రామ మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి మాతృమూర్తి జూలకంటి అనసూర్యమ్మ మరణం చాలా బాధాకరమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. గురువారం అనారోగ్యంతో మరణించిన అనసూర్యమ్మ భౌతికకాయంపై సిపిఎం పార్టీ జెండాను కప్పి పూలమాలవేసి జోహార్లు అర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం నాయకుడిగా ప్రజా సమస్యలపై పోరాడుతున్న కొండారెడ్డికి తల్లి చేదోడు వాదోడుగా ఉండి సహకారాన్ని అందించేదని అన్నారు. సిపిఎం పార్టీ సానుభూతిపరురాలుగా గ్రామంలో పనిచేస్తూ పార్టీకి బాసటగా నిలబడిందన్నారు. పార్టీ నాయకులుగా, గ్రామ సర్పంచ్ గా తన కుమారుడు పనిచేసిన సందర్భంలో కుటుంబ బాధ్యతలు నడిపి వ్యవసాయంలో తోడుగా నడిచిందని అన్నారు. అనసూయమ్మ మృతికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తరఫున సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష ్మి, షేక్ సైదా, బచ్చలకూరి స్వరాజ్యం, సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, స్టాలిన్ రెడ్డి, మండవ వెంకటాద్రి, మరియు గ్రామ సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*నడిగూడెం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:*



స్థానిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలుకు కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ప్రభుత్వము నిర్ణయించిన మద్దతు ధర ప్రకారము రైతుల ఖాతాల్లో పైకము జమ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వము రైతుల సంక్షేమానికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొల్లు రామారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, సీఈవో కిరణ్ కుమార్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

*నడిగూడెం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:*



ప్రకృతి వ్యవసాయం పై విద్యార్థులకు అవగాహన మండల కేంద్రంలో కస్తూరిభా గాంధి బాలికల గురుకుల పాఠశాలలో గురువారం సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జిరిగింది. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపకులు మొలుగూరి గోపయ్య (గోపి ) మాట్లాడుతూ మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయంతో నేల సారం తగ్గి భవిష్యత్ లో సాగుకు పనికి రాకుండా పోతాయన్నారు. అలాగే మనకు ప్రాణాంతక జబ్బులు సోకి మానవాళి మనుగడకు పెను ప్రమాదం జరగబోతున్నదన్నారు. కాబట్టి నేలను సహాసిద్ద పద్ధతులతో రక్షి ంచుకోవాలన్నారు. వ్యవసాయ భూమి లేని వారు ఇంటి ఆవరణలో పెరటి తోటలు సాగు చేసుకోవాలన్నారు. అనంతరం సాగులో చీడ, పీడల నివారణకు సహజ సిద్ద పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రత్యేక అధికారి వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం, ఏప్రిల్ 10, ప్రభాత వార్త:*

రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయం, నడిగూడెంలోని ప్రజా పాలన సేవా కేంద్రం లో అందజేయాలని ఎండిఓ దాసరి సంజీవయ్య కోరారు. రాజీవ్ యువ వికాసం పథకం యందు వివిధ కార్పొరేషన్ల ద్వారా లబ్ధి కోసం ఆన్లైన్ యందు దరఖాస్తు చేసుకున్న వారు ఎంపీడీవో కార్యాలయం నడిగూడెంలోని ప్రజా పాలన సేవా కేంద్రం లో ఈనెల 14 వ తేదీ లోపు సంబంధిత పత్రాలు జత చేసి దరఖాస్తు ఫారం లను అందజేయాలి అన్నారు. ఈనెల 10 వరకు మండలంలో ఆన్లైన్ యందు 1453 మంది దరఖాస్తు చేసుకోగా, 622 మాత్రమే ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులు అందచేశారు, ఇంకా 831 మంది దరఖాస్తు చేసుకున్న వారు కార్యాలయంలో దరఖాస్తులను అందజేయ లేదన్నారు. దరఖాస్తు చేసుకున్న వారంతా ఆన్లైన్ యందు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ అట్టి దరఖాస్తు ఫారం ఎంపీడీవో కార్యాలయం, నడిగూడెంలోని ప్రజా పాలన సేవా కేంద్రంలో తప్పనిసరిగా అందజేయగలరని కోరారు. ఆన్లైన్ చేసుకోవడంలో సర్వర్ సమస్యలు తలెత్తిన, ఆన్లైన్ చేసుకోవడం తెలియకపోయినా, ఎంపీడీవో కార్యాలయం, ప్రజాపాలన సేవ కేంద్రంలో కూడా ఆఫ్ లైన్ యందు సంబంధిత పత్రాలు అందజేసి దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు.ఒకసారి ఆన్లైన్ యందు దరఖాస్తు చేసుకున్న వారు మరల ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.

# పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి

రామన్నపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులు పెడుతుందని సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు,కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఎర్ర రవీందర్ అన్నారు. కొమ్మాయిగూడెం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్యాస్ సీలిండర్ తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన గ్యాస్ ధరల మూలంగా సాధారణ ప్రజలు ఇల్లు గడవలసిన పరిస్థితి నెలకొన్నదని, రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు ప్రతిరోజు ధరలను పెంచుతూ సామాన్యుల నడ్డివిరుస్తుందని అన్నారు. వెంటనే పెంచిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను తగ్గించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో



సిపిఎం నాయకులు పొట్లచెరువు నాగయ్య,సాగర్ల శేఖర్, గుణగంటి మల్లేశం,శానగొండ రాము, ఆకిటి మల్లేశం, జాల లక్ష్మయ్య,మహిళా శాఖ కార్యదర్శి ఎర్ర సుమలత,పొట్ల చెరువు గాయత్రి, సాగర్ల అండాలు,కొత్త లక్ష్మమ్మ, వీరమల్ల ఎంకమ్మ,జల్లెల పార్వతమ్మ,జల్లెల బొందమ్మ, తొండ మంజుల, మోర సంధ్య, ఐలాపురం లక్ష్మమ్మ, ఆకిటి బుచ్చమ్మ, పోషగోని మమత, పోషగోని ఐలమ్మ, బుర్ర పుష్ప, వీరమల్ల రూప, బాతరాజు లలిత, మోటే భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.




# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

రామన్నపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు .గురువారం మండలంలోని ఇస్కిల్ల, ఉత్త టూరు, పల్లివాడ, తుర్కపల్లి, సూరారం, బాచుప్పల గ్రామాలలో వారు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు ప్రభుత్వం అందించే మద్దతు ధరలు పొందాలని తెలిపారు. మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, తాసిల్దార్ లాల్ బహదూర్ , ఎంపీడీవో యాకూబ్ నాయక్ కమిటీ డైరెక్టర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవిరెడ్డి సావిత్రమ్మ, కక్కిరేణి విజయ్ కుమార్ ,బత్తుల నవీన్, తదితరులు పాల్గొన్నారు

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 10 ప్రభాత వార్త:

మండల కేంద్రంతో పాటు మొరిపిరాల, సర్వేపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ లావణ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులకు దాన్యము అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. ఐకేపీ కేంద్రంలో రైతు సీరియల్ నెంబర్ ను నమోదు చేయాలని, సీరియల్ ప్రకారము కాంటవేయాలనీ కేంద్రంలో రైతులకు నీడ సౌకర్యం ఉండేలా చూడాలని కమిటీ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం వినోద, అఖిలపక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి, బీసు చందర్ గౌడ్, రచ్చ గోవర్ధన్, గజరాజు కాశీనాథ్,



జన్నాయి కోడె నగేష్, యాస ఇంద్రారెడ్డి, బొబ్బల ఇంద్రారెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, కోరె బిక్షపతి, గడ్డం దశరథ గౌడ్, పోతగాని మల్లేష్ గౌడ్, గుండెగాని ఐలయ్య,బండారి సత్యనారాయణ, సుంకుశాల ఎల్లయ్య,గర్దాస్ లింగయ్య, ఏపిఎం పకీరయ్య, సీసీలు లోడి వెంకటేశ్వర్లు, లోడి భాస్కర్, ఏఈఓ మనీషా, శ్రీకర్, వివోఏలు లావణ్య, శ్యామల, వేముల నరసింహ, స్వప్న, శిరీష, మోనిక తదితరులు పాల్గొన్నారు.

# ధర్మేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన గాదరి కిషోర్ కుమార్

మోత్కూర్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త



మోత్కూర్ మండలం దాచారం గ్రామం బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు వేపూరి ధర్మేందర్ రెడ్డి. తల్లి వేపూరి పిచ్చమ్మ ఇటీవల మరణించారు. గురువారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, నల్లగొండ మాజీ ఎమ్మెల్యేకంచర్ల భూపాల్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, వేమూరి పిచ్చమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేమూరి ధర్మేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఆయిలు ఫీడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి చింతల వెంకటేశ్వర్ రెడ్డి, గుజ్జ యుగంధర్ రేగట్టె మల్లికార్జునరెడ్డి, రచ్చ లక్ష్మీ ్మ నరసింహారెడ్డి, మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నె బోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కొనతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్ర నాథ్, కొండ సోమల్లు మాజీ సర్పంచ్ నాగయ్య, పాశం విష్ణు , సిహెచ్ సత్య గౌడ్, దాసరి తిరుమలేశు బందెల శీను సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలి

అడ్డగూడూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన వరి పంటను విక్రయించుకొని మద్దతు ధరతో లబ్ది పొందాలని మోత్కూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, తహశీల్దార్ శేషగిరి రావు అన్నారు. గురువారం కోటమర్తి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి, మాట్లాడారు. ప్రభుత్వం నిర్ణయించిన గ్రేడ్ ఏకు క్వింటాల్‌కు రూ.2,320, సాధారణ రకానికి రూ.2,300 చెల్లిస్తుందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో పాండురంగ చారి, ఏపిఎం వెంకటేశ్వర్లు, సిసి యాదయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, ఇటికాల చిరంజీవి, మార్కెట్ డైరెక్టర్లు చిత్తలూరు సోమన్న, బాలెంల



విద్యాసాగర్, సింగిల్ విండో డైరెక్టర్ వేముల బిక్షం, మండల సమైక్య అధ్యక్షురాలు అల్లే కల్పన, గ్రామ సమైక్య అధ్యక్షురాలు సరిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్

మోత్కూరు ఏప్రిల్ 10 ప్రభాతవార్త



మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో శ్రీ మత్స్యగిరి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మోత్కూర్ ఇంచార్జ్ తహసిల్దార్ ఉపేందర్ గురువారం ప్రారంభించారు. వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని, దళారులను నమ్ముకుని మోసపోవద్దని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్ గారు,మోత్కూరు మార్కెట్ డైరెక్టర్ కొంపెల్లి లలిత గారు, ఎఓ కీర్తి గారు, ఎఈఓ వేణు గారు రైతు సంఘం అధ్యక్షులు వల్లపు సైదులు గారు,మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య గారు,మాజీ ఎంపీటీసీ సభ్యులు అంతటి నర్సయ్య గారు,సీఈఓ నరసింహ గారు,హమాలీ సంఘం అధ్యక్షులు వెండి యాదగిరి,మాజీ రైతు కోఆర్డినేటర్ సింగిరెడ్డి నరసింహ రెడ్డి గారు,రైతులు యాస మాధవి,కొసన ఉప్పలయ్య, బరిగెల నారాయణ, కొంపెల్లి శ్రీరాములు, ముక్కముల దొనకొండ,బద్ధం లక్ష్మారెడ్డి,పిట్టల శంకరయ్య,మర్రిపెల్లి ఉప్పేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మోత్కూర్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ 45వ వ్యవస్థాపక దినోత్సవ పురస్కరించుకొని గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని 5వ బూతులో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు చాడ మంజుల ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. సాయి నగర్ కాలనీలో స్వచ్ఛత అభిమాన కార్యక్రమంలో భాగంగా దేవాలయ పరిసర ప్రాంతాల్లో శుభ్రపరచి సమస్యను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలోకార్యక్రమంలో జిల్లా కోశాధికారిగుజ్జ సోమ నరసయ్య జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ పోచం సోమయ్య. ఆవిర్భావ దినోత్సవ కన్వీనర్ చేకూరు మల్లేశం అసెంబ్లీ కో కన్వీనర్ కూరాకుల వెంకన్న మహిళా నాయకురాలు మరాఠి విజ యలక్షి ్మ మధు సోమేశ్వరి ఏషబోయిన రమణ జిల్లా కౌన్సిల్ మెం బర్ ఎడ్ల రాము పట్టణ నాయకులు ముత్తినేని తిరుమలేష్ జినుకల దశరథ బీసు మధు టంగుటూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయని చెక్కు అందజేత

వలిగొండ ఏప్రిల్ 10 ప్రభాతవార్త

:పట్టణానికి చెందిన ఎదురుగట్ల లక్ష్మమ్మకు ఇటీవల అనారోగ్యానికి గురి ఆసుపత్రిలో చికిత్స పొందగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 39 వేల రూపాయలు చెక్కు ను గురువారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారు రాలుకు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కంకల కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



మైసొల్లు ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాచమల్ల తిరుపతి, నాయకులు బత్తిని సహదేవ్, కాసుల వెంకన్న, చిలుకూరు సత్తిరెడ్డి, బుగ్గ ఉదయ్, సయ్యద్ బాబా, ఎమ్మె మల్లేశం, పర్వతం నరసింహ, ఎదురు గట్ల నరసింహ, బాలు, కళ్లెం సాయిలు, మైసొల్లు నరసింహ, దండు మల్లికార్జున్, మల్గ నాగులు, పోలేపాక లక్ష్మయ్య, కీర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం





**మర్రిగూడ,10ఏప్రిల్,ప్రభాతవార్త:** ఎన్నికల ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మునుగోడు నియోజకవర్గం టిఆర్ఎస్ ఇన్చార్జ్,మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిఅన్నారు.గురువారం మండలకేంద్రం విజయగార్డెన్‌లో ఏర్పాటు చేసిన మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ నెల 27న బిఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవాన్ని వరంగల్ మహాసభకు భారీ ఎత్తున ప్రతి గ్రామంనుండి కార్యకర్తలు,నాయకులు స్వచ్ఛందంగా తరలి రావాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానివి అనాలోచిత కార్యక్రమాలని దుయ్యబట్టారు.ప్రజా పాలన పేరుతో ఆరు గ్యారెంటీలను తెలంగాణ ప్రజలకు అందజేస్తామని మోసం చేసిందన్నారు.అధికారంలోకి 15 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు.టిఆర్ఎస్ ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజలకు అండదండలుగా ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిలో వెనుకంజ ,కమీషన్లు పంచుకోవడంలో ముందంజగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు.కెసిఆర్ అంటే నమ్మకమని,రేవంత్‌రెడ్డి అంటే అపనమ్మకమని తెలంగాణ ప్రజలు ఈ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో తేల్చి చెప్పారన్నారు.రైతులకు బేడీలు వేసి లగచర్ల భూములను అభివృద్ధి పథకం ఖతమైందని,మూసి ప్రక్షాళన విఫలమైందని,రైతు సంక్షేమాలైన రైతుబంధు,బీమా పథకాలు నిర్వీర్యం అయ్యాయని ఆయన విమర్శించారు.తెలంగాణలో మంత్రి పదవులకోసం పాకులాడటమేతప్ప ప్రజాభివృద్ధి పథకాలు అమలు చేయడంలో ధ్యాసలేదని అన్నారు. ఇటీవల ప్రజా పంపిణీ సన్నబియ్యంలో 35 శాతంపైగా నూకలు ఉన్నాయని అన్నారు. మోసపూరిత వాగ్దానాలతో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో కుప్పకూలడం ఖాయమన్నారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో గ్రామాల్లో పట్టు కోల్పోకుండా ప్రజలకు చేరువలో ఉంటూ ఎంపిటిసి, సర్పంచుల స్థానాలను చేజిక్కించుకోవడానికి ప్రతి ఒక్క కార్యకర్త ,నాయకులు అహర్నిశలు కృషి చేయాలని అన్నారు.అనంతరం వరంగల్ సభ పోస్టర్‌ను ఆవిష్కరించి ,ప్రతి కార్యకర్తకు డైరీని అందజేశారు.రానున్న ఎన్నికల్లో తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని,తిరిగి కెసిఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తాని కూసుకుంట్ల జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతి,మునగాల వెంకటేశ్వరరావు,మండల అధ్యక్షులు తోటకూర శంకర్,మెండు మోహన్‌రెడ్డి,దండు జగదీశ్వర్, బచ్చు రామకృష్ణ,నాగులవంచ శ్రీలత,నల్ల యాదయ్య, యాకోబు, రామన్న, బాల నరసింహ,పందుల యాదయ్యగౌడ్,రామిడి వెంకటరమణా రెడ్డి,చెరుకు లింగం గౌడ్,ఊరిపక్క నాగేష్, అంతిరెడ్డి, సురేందర్‌రెడ్డి, కుంభం వ రా ద. వెం డ్డి , కొ ల ు ్కల ప ల్లి యాదయ్య,శ్రీశైలం,భిక్షం,నాయకులు, కార్యకర్తలు తదితరులు,పాల్గొన్నారు.

# మండలంలో ఉపాధ్యాయుల ఫ్రెంచ్ లీవ్‌లు

- .నువ్వోరోజు....నేనో రోజు వంతులవారిగా డ్యూటీలు
- విధులకు హాజరు కాకుండా పది నెలలుగా జీతం తీసుకుంటున్న టీచర్
- కాంప్లెక్స్ హెడ్మాస్టర్‌ల పర్యవేక్షణలోపం
- ఇష్టానుసారంగా ఉపాధ్యాయుల పనితీరు
- చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు



**చింతపల్లి,10ఏప్రిల్,ప్రభాతవార్త:** విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన టీచర్లు వారి వృత్తి విలువలు తుంగలో తొక్కుతున్నారు.ఏం చేసినా అడిగేవారు లేరనే ధీమాతో విధులకు దుమ్మాలు కొడుతున్నారు. ఉపాధ్యాయుల మధ్య రహస్య ఒప్పందాలు కుదుర్చుకుని నువ్వోరోజు ,నేనో రోజు అని విధుల్లోకి హాజరవుతున్నారు.మరుసటి రోజు ఉదయంహాజరు వేసుకొని విధులు నిర్వహిస్తున్నారు. పలుమార్లు దినపత్రికలో కథనాలు వచ్చినా " నిమ్మకు నీరెత్తినట్లుగా " విద్యాధికారుల వ్యవహార తీరు పలువురిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది.పేపర్లో వస్తే ఏమవుతుంది ఒక్కరోజు చదివి పక్కన పెడతారు అనే ధీమాతో విధులకు ఎగనామం పెడుతూ లక్షల జీతాలు వెచ్చిస్తున్న ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. గురువారం వార్త ప్రతినిధి ఇన్వెస్టిగేషన్‌లో ఆశ్చర్యపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి.

పూర్తి వివరాల్లోకి వెళితే...

మండల పరిధిలోని చాకలి శేరుపల్లి ప్రాథమిక పాఠశాలకు ఓ ఉపాధ్యాయుడు దేవరకొండ మండలంలోని ఒక ఎయిడెడ్ పాఠశాల నుండి డిప్యూటేషన్‌పై పని చేస్తున్నారు. గత 10నెలలుగా ఆయన పాఠశాలకు రాకుండా జీతం తీసుకుంటున్నారన్న విషయం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులు ఇచ్చిన సమాచారం ప్రకారం గత కొంత కాలంగా ఏ ఒక్కరోజు కూడా పాఠశాలకు సదరు ఉపాధ్యాయుడు పాఠశాలకు హాజరు కాలేదని తెలిపారు.పాఠశాలో 12మంది విద్యార్థులకు ఇద్దరు టీచర్లు ఉండగా,డిప్యూటేషన్‌పై మరో ఉపాధ్యాయుడిని కేటాయించి, ఇంట్లో కూర్చోబెట్టి జీతం అందిస్తున్నారు.విధులకు హాజరుకాకుండా ఇంట్లో కూచోనే జీతభత్యాలు తీసుకుంటున్నాడంటే పాఠశాల హెడ్మాస్టర్‌తోపాటు ఎవరెవరికి ఎన్నెన్ని ముడుపులు అందుతున్నాయో అనే పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**నువ్వోరోజు..నేనోరోజు వంతులవారిగా డ్యూటీలు:**

చింతపల్లి మండలంలో ఉపాధ్యాయులతీరు పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది .ఉపాధ్యాయుల మధ్య రహస్య ఒప్పందం కుదుర్చుకుని నువ్వోరోజు..నేనోరోజు అంటూ వంతులవారిగా పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఫ్రెంచ్ డ్యూటీలు నిర్వహిస్తున్నారు.చౌలతండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత, కాంప్లెక్స్ హెడ్మాస్టర్‌కు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ,సెలవు పెట్టకుండా విధులకు గైర్హాజరు అయ్యారు.ఆ పాఠశాలతోపాటు పలు పాఠశాలల్లో టీచర్లు విధుల్లోకి హాజరుకాకకున్నా మరుసటిరోజు ఉదయం అటెండెన్స్ వేసుకొని, వంతులవారీగా విధులు నిర్వహిస్తున్నారని పలు ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. స్టూడెంట్స్‌కు మాదిరిగానే ఉపాధ్యాయులకు కూడా ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్) ప్రవేశపెట్టాలని పలువురు విద్యావేత్తలు,విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.ఇట్టి విషయంపై మండల విద్యాధికారి నీరుడు అంజయ్యను వివరణ కోరగా, ఎంక్వైరీ నిర్వహించి జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని అనడం కొసమెరుపు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలలను భ్రష్టు పట్టిస్తున్న ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అంగన్‌వాడి కేంద్రాల్లో పోషణ వారోత్సవాలు



**చండూరు,10ఏప్రిల్,ప్రభాతవార్త:** పోషణ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ఇడికుడ,శిర్దేపల్లి గ్రామాల్లో గల అంగన్వాడీ కేంద్రాల్లో సూపర్వైజర్ యాదమ్మ ఆధ్వర్యంలో గురువారం పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు.5 సంవత్సరాల పిల్లలబరువు,ఎత్తు పిల్లల వివరాలను నమోదు చేసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తల్లిపాల ఆవశ్యకత,ప్రసవం అనంతరం వీలైనంత త్వరగా తల్లిపాలు ఇవ్వడం, పోషణతో కూడిన ఆహారం తీసుకోవాలని గర్భిణీలు, బాలింతలకు తెలిపారు.పుట్టిన శిశువుకు ఆరు నెలలవరకు తల్లిపాలు ఇవ్వడంవల్లపోషక విలువలు,రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు.తక్కువ ఖర్చుతో వచ్చే ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలని, తీసుకునే ఆహారంలో పోషక విలువలు ఉన్నట్లయితే అనారోగ్యం దరి చేరదని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జ్యోతి,శోభ,ఉపాధ్యాయులు శరత్‌బాబు,కార్యదర్శి కిరణ్‌ఖుమార్,ఐకెపి సిసి అంజయ్య,ఏఎన్ఎం మహేశ్వరి,వివో పక్ర బేగం,తదితరులు పాల్గొన్నారు.




# గామ్ చలో అభియాన్ కార్యక్రమం




**గట్టుప్పల్,10ఏప్రిల్,ప్రభాతవార్త:** గట్టుప్పల్ మండలంలోని తెరటుపల్లి ,కమ్మగూడెం,శేరిగూడెం గ్రామాల్లో గామ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి మండల అధ్యక్షులు రావుల యల్లప్ప ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు గురువారం అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాలలు సందర్శించి రచ్చబండలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలతోపాటు పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాల్లో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య,ఓబిసి ఉపాధ్యక్షుడు కంపే దుర్గయ్య,ప్రధాన కార్యదర్శి నాగులగాని శ్రీను,కంఠాల బ్రహ్మయ్య,ఏలె మారయ్య,పగిళ్ల శ్రీను,వర్కాల నరసింహ,కట్ట యాదగిరి,వర్కాల సుధాకర్,మండలి శేఖర్,పగిళ్ల నాగేష్,బొడ్డుపల్లి రమేష్, పాల్గొన్నారు.

# కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

**చింతపల్లి,10ఏప్రిల్,ప్రభాతవార్త:** ప్రజా ధనాన్ని అక్రమంగా వృథా చేస్తున్న కుర్మేడు కార్యదర్శిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుర్మేడు గ్రామస్తుడు గౌని అంజయ్య అన్నారు.గురువారం గ్రామ ప్రత్యేక అధికారి,ఎమ్మార్వో రవికాంత్‌శర్మకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న మురళీ మోహన్ ఎలాంటి తీర్మానాలు లేకుండా గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాలపేరిట గ్రామానికి సంబంధం లేని వ్యక్తులకు పోలేపల్లి గ్రామానికి చెందిన సైదులుకు ఒక లక్ష 8 వేల రూపాయలను జీతంగా ఇవ్వడం జరిగిందన్నారు. మరొకసారి సిబ్బంది జీతాల పేరిట తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు ఎక్కువ మొత్తంలో వారి అకౌంట్‌లో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. కుర్మేడు గ్రామస్తులవద్ద ఖాళీ ఇండ్ల స్థలాలను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేసి యాజమాన్య హక్కుపత్రం, అసెస్మెంట్ నెంబర్లు ఇవ్వడం జరుగుతున్నదని,తగు విచారణ జరిపి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని వినతి ప్రతంలో కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**చండూరు,10ఏప్రిల్,ప్రభాతవార్త:** రైతు సేవా సహకార సంఘం చండూరు ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు గురువారం ప్రారంభమయ్యాయి. అంగడిపేట



పిపిసి,మండలంలోని కొండాపురం దొడ్డరకం,పిపిసి,గట్టుప్పల్ మండలంలోని తెరటుపల్లి పిపిసి కొనుగోలు కేంద్రాలను ఆర్డీవో శ్రీదేవి ,రైతుసేవా సహకారసంఘం చైర్మన్,డిసిసిబి డైరెక్టర్ కోడి సుష్మ వెంకన్నలు ప్రారంభించారు. రైతులు తమ వడ్లను మద్దతు దర ఏ-గ్రేడ్‌కు రూ.2320, బి-గ్రేడ్‌కు రూ.2300లు పొందాలని ,దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. నాణ్యతాప్రమాణాలను పాటిస్త మద్దతుధర పొందాలని రైతులను కోరారు.రైతులు తమ వడ్లను కేంద్రాలకు తీసుకువచ్చేటప్పుడు తమ ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌పుస్తకం,భూమి పాస్ పుస్తకం వొకే రైతువి ఇవ్వాలని అన్నారు.ఆధార్‌కార్డుకి ఫోన్ నంబర్ తప్పకుండా లింక్ చేసుకొని ఉండాలని, తమ పంట నమోదు వరి అని ఉందోలేదోనని తమ ఏఈవో దగ్గర సరి చూసుకోవాలని అన్నారు. .ఈ కార్యక్రమంలో ఎంపిడివో మాధవరెడ్డి, చండూరు తహసీల్దార్ దశరథ,గుట్టప్పల తహసీల్దార్ రాములు,ఏవో రేవతి,చంద్రిక ఏఈవో శోభ,రాకేష్,సంఘ డైరెక్టర్లు కట్ట భిక్షం,బోడ ఆంజనేయులు, డోలె నర్సాజీ,అచ్చిన శ్రీనివాసులు,చెరుపల్లి ఆంజనేయులు, పాల్వాయి అమరేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిగాజుల .సుకన్య .శ్రీనివాస్

*నకిరేకల్ ప్రభాతవార్త ఏప్రిల్ 10*

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గ నాలుగో వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిళ్ల వెంకన్న కుమార్తె నిశ్చితార్థ మహోత్సవానికి హాజరై



కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి గాజుల సుకన్య శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ పోతుల సునీత .రవీందర్ 13వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ . వలి .తదితరులు పాల్గొన్నారు

## కొత్తపేట. చీకటి గూడెం పి .ఎ. సి. ఎస్. సెంటర్లను. తనిఖీ చేసితహసిల్దార్ మధుసూదన్ రెడ్డికేతేపల్లి

*( నకిరేకల్) ప్రభాతవార్త ఏప్రిల్ 10*

కేతేపల్లి మండలంలో చీకటిగూడెం మరియు కొత్తపేట శితిదిళీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం రోజు కేతేపల్లి తహసీల్దార్ వి మధుసూదన్ రెడ్డి . మరియు వ్యవసాయ అధికారి తీ పురుషోత్తం . తనిఖీ చేయటం జరిగింది. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు మోలిక వసతులు,ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కేంద్రం నిర్వాహకులు నాణ్యమైన ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసి త్వరిత గతిన మిల్లులకు పంపించాలని,దిగుమతి అయిన



ధాన్యం ట్రక్ షీట్స్ వెంటనే తెచ్చుకొన్ని చేసి త్వరగా రైతులకు లీళీశి ధర చెల్లించాలని ఆదేశించారు. అదేవిధంగా రైతుసోదరులందరు కూడా తమయొక్క ధాన్యాన్ని ఎలాంటి మట్టిపెల్లలు,తాలు లేకుండా శుభ్రంగా చేసుకోని 17 శాతం తేమ వచ్చేవరకు ఆరబెట్టాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తేమశాతం ఇతర నాణ్యత ప్రమాణాలు జాగ్రత్తగా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ .వి. మధుసూదన్ రెడ్డి ,వ్యవసాయ అధికారి తీ పురుషోత్తం ,తినివీ బి బాలరాజు , శితిదిళీ కేంద్రం నిర్వాహకులు మరియు రైతుసోదరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సోమన్న సేవలు చిరస్మరణీయం

### మాజీ జడ్పీటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ

*కట్టంగూర్, ఏప్రిల్ 10, ప్రభాతవా*

జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, దివంగత కాపుగంటి సోమన్న కట్టంగూర్ గ్రామానికి అందించిన సేవలు చిరస్మరణీయమని మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహలు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కట్టంగూర్ లో గురువారం నిర్వహించిన కాపుగంటి సోమన్న 25వ వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొని సోమన్న విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమన్న పార్టీలక తీతంగా అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి గట్టిగొర్ల సత్తయ్య, సోమన్న కుమారులు కాపుగంటి శ్రీను,కాపుగంటి గోపి, కాపుగంటి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివ, అయితగోని నర్సింహ్మా, పోగుల చంద్రయ్య గౌడ్, గోశిక అంజన్ కుమార్, మర్రి రాజు, బుచ్చాల వెంకన్న గౌడ్, కొంపెల్లి యాదయ్య గౌడ్, నమ్ముల సత్యనారాయణ, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, చెరుకు శీను, గంటెకంపు లింగయ్య, కానుగు లింగయ్యగౌడ్, చిత్తలూరి లక్ష్మీ మికాంత్, బొమ్మగంటి మహేశ్, మద్దెల గణేశ్ పాల్గొన్నారు.



## మర్రి రాజరత్నంకు ఘన సన్మానం

*కట్టంగూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

నకిరేకల్ ఇండోర్ స్టేడియం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మండల



కేంద్రానికి చెందిన నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి రాజారత్నంని గురువారం కట్టంగూర్ మండలకేంద్రం లో మాజీ జడ్పీటిసి మాద యాదగిరి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రాజారత్నం ను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివ, అయితగోని నర్సింహ్మా, గోశిక అంజన్ కుమార్, బుచ్చాల వెంకన్నగౌడ్, కొంపెల్లి యాదయ్య గౌడ్, పోగుల చంద్రయ్యగౌడ్,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీర స్వామి, కానుగు లింగయ్య, మద్దెల గణేశ్ పాల్గొన్నారు.

## ఘనంగా కానుగు లింగయ్యగౌడ్ జన్మదిన వేడుకలు

*కట్టంగూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కానుగు లింగయ్యగౌడ్ జన్మదిన వేడుకలు గురువారం కట్టంగూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టంగూర్ మాజీ జడ్పీటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహలు లింగయ్య గౌడ్ చే కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, గట్టిగొర్ల సత్తయ్య, కాపుగంటి శ్రీను, కాపుగంటి గోపి, కాపుగంటి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివ, అయితగోని నర్సింహ్మా, గోశిక అంజన్ కుమార్, మర్రి రాజు, బుచ్చాల వెంకన్న గౌడ్, కొంపెల్లి యాదయ్య గౌడ్, నమ్ముల సత్యనారాయణ, రెడ్డిపల్లి వీరస్వామి, చెరుకు శీను, గంటెకంపు లింగయ్య, మద్దెల గణేశ పాల్గొన్నారు.



## ప్రజా విప్లవ సాంస్కృతిక యోధుడు "కామ్రేడ్ కానూరి" అరుణోదయ సంస్కృతి సమైక్య రాష్ట్ర నాయకులు ఏమి రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి

*నకిరేకల్ ప్రభాతవార్త ఏప్రిల్ 10*

అరుణోదయ వ్యవస్థాపకుడు, విప్లవ కవి, గాయకుడు కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు (కానూరి తాత) 10వ వర్ధంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని .కామ్రేడ్ యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో కామ్రేడ్ కానూరి తాత చిత్రపటానికి అరుణోదయ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రాయి కృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కల కళ కోసం కోసం కాదు, కళ ప్రజల కోసమని, తన ఆట పాట మాట ద్వారా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో వెనుకబడిన పీడిత ప్రజలను చైతన్యవంతం చేయడంలో కామ్రేడ్ కానూరి తాత ఎనలేని కృషి చేశారు. పాటల కల్పతరువు, సమరంలో అమరత్వం చెందిన మృతవీరుల త్యాగాల గానానికి ప్రాణం పోసి, గతకాల స్మృతులను తట్టి లేపేందుకు, మట్టి పొత్తులలో విరబూసిన విప్లవ కవి, గాయకుడు కామ్రేడ్ కానూరి తాత అని అన్నారు. అణగారిన ప్రజల పక్షాన తన కలాన్ని, గలాన్ని ఎక్కిపెట్టి అనేకమంది కవులు, కళాకారులను తయారు చేసిన వాడు కామ్రేడ్ కానూరి తాత . భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన పోరాటాలలో, భారత విప్లవోద్యమంలో పాట పాట ప్రాధాన్యతను గుర్తించి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య స్థాపన కోసం విప్లవ కవి, గాయకులను ఏకం చేసి నిర్మాణం చేసిన వాడు . అర్ధ శతాబ్దపు అరుణోదయ ప్రస్థానంలో కానూరి తాత పాత్ర ప్రముఖమైనదని, ఆయన శైలి ప్రత్యేకమైనదని, విభిన్న కళారూపాలను సృష్టించడంలో, వాటిని రక్తి కట్టించడంలో కాకలు తీరిన కమ్యూనిస్టు కలం యోధుడు . నక్సల్ బరి, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల ప్రభావంతో ఆవిర్భవించిన అరుణోదయ కళా సంస్థకు వ్యవస్థాపక అధ్యక్షుడైనా డు, తెలుగు నేలమీద కళాన్ని జులిపించిన కమ్యూనిస్టు కళాకారులలో తొలి తరానికి చెందిన వాడని, అనేకమంది విప్లవ కళాకారులకు శిక్షణ ఇచ్చి నేటి కళాకారులుగా తీర్చిదిద్దాడని, కామ్రేడ్స్ అరుణోదయ రామారావు నాగన్న .లాంటి ఎంతోమంది కళాకారులు అతని శిష్యరికంలో ఎదిగిన వారేనని అన్నారు. నేడు దేశంలో బిజెపి మతోన్మాదాన్ని శాసిస్తూ. పాలన ప్రజా సాంస్కృతిక ఉద్యమాన్ని, జానపద కళారూపాలను విధ్వంసం చేస్తూ వికృత ఆనందం పొందుతుందని దుయ్యబట్టారు. హిందూ మతం పేరుతో మెజారిటీ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుందని, ప్రజా చట్టాలను నిర్వీర్యం చేస్తూ నియంత, నిరంకుశ, పాసిస్తూ పాలన కొనసాగిస్తుందని తెలిపారు. ప్రజా విప్లవ సాంస్కృతికోద్యమం ద్వారా పాలనను తిప్పి కొట్టాలని, విప్లవ భావజాల వ్యాప్తి కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. భూస్వామ్య, సామ్రాజ్యవాద, విష సంస్కృతికి వ్యతిరేకంగా విప్లవ సాంస్కృతిక ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ, అరుణోదయ, ప్రజా సంఘాల నాయకులు ఇందూరు సాగర్, గజ్జి రవి, మామిడోజు ఎంకన్న, బండారు వెంకన్న, బొంగరాల నరసింహ, పుట్ట సత్తయ్య, పిట్టల అనిల్, కల్లూరి అయోధ్య, ప్రభాకర్, సాయినాథ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.






## పెంచిన ఇంధన ధరలు తగ్గించాలి!!!

### తెవ్యకాసం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :*

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ( తెవ్యకాసం) రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం ఆసంఘం నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ పై రూ. 50, పెట్రోల్, డీజిల్ పై రూ. 2 చొప్పున ధరలు పెంచడం సరికాదన్నారు. పేదలపై అధిక ధరల భారాన్ని మోపి, పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు. ఇంధన ధరల పెరుగుదలతో రాష్ట్రంలోని 91 లక్షల కుటుంబాలపై ఆర్థిక భారం పడుతుందని తెలిపారు. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలను నియంత్రించకపోగా ప్రభుత్వమే గ్యాస్ ధరలను పెంచడం శోచనీయమన్నారు. అంతర్జాతీయంగా మార్కెట్ లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ ప్రభుత్వం చమురు ధరలను తగ్గించకుండా ఆయిల్ కంపెనీలకు వత్తాసు పలుకుతుందన్నారు. ఇంధన ధరలు పెరగడం వల్ల వ్యవసాయ అనుబంధ ఆహార వస్తువుల ధరలు సైతం పెరిగేందుకు దారితీస్తుందని చెప్పారు. గ్రామాల్లోని పేదలు చేసే ఉపాధి హామీ పనులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం, ఇంధన ధరలను పెంచి వారిపై మరింత భారాన్ని మోపి నిరుపేదలుగా మారుస్తున్నారని విమర్శించారు. అనంతరం ఉపాధిహామీ కూలీలతో గురువారం నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షురాలుగా బత్తుల పద్మ, ఉపాధ్యక్షులుగా జనగాం శారద, కార్యదర్శిగా పగడోజు నాగలక్ష్మి, సహాయ కార్యదర్శిగా గోపగోని కవితతో పాటు మరో 11 మందిని సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల లింగస్వామి, మండల సహాయ కార్యదర్శి నకిరేకంటి రాములు, సంఘం నాయకులు ఎల్లయ్య, పద్మ, అంజమ్మ, శారద, సంతోష, నాగలక్ష్మి, కవిత, లిఖిత, రమణ, అరుణ, పూలమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు సన్న బియ్యం పంపిణీ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*





పేదలకు కడుపునిండా పట్టెడన్నం పెట్టాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి నాయకత్వంలోకాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ చౌకధరల దుకాణాల ద్వారా అందిస్తున్న సన్న బియ్యంపథకం పేదలకు వరం లాంటిదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు.గురువారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి సన్న బియ్యంపంపిణీపై లబ్దిదారులతో ముచ్చటించారు. అనంతరం వారిలో కలిసి 4వ వార్డు ఎస్సీ కాలనీలో సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రభుత్వమని, ఎన్నికల్లో ఇచ్చినఅన్ని హామీలను అమలు చేసి ప్రజాపాలన అన్నారు. సన్న బియ్యం పంపిణీ పథకంతోపేదల్లో అనందం వెల్లివిరిసిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుట్టపాక శ్రీనివాస్‌యాదవ్,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని 25వ వార్డులో ఎమ్మెల్యే బిఎల్అర్ అదేశానుసారంకాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో భాగంగా వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి-కవిత. పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, వార్డు ప్రజలతో కలిసి సహంపక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సైదులు, పాష,విజయ వెంకటలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగాపట్టణంలోని 39వ వార్డులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగాగురువరం నల్లగొండ జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షులు ఎంఏ సలీం, వార్డు ఇంచార్జి చాంద్‌సుల్తానాలు అశోక్‌నగర్‌లో రేషన్‌కార్డు లబ్దిదారులులక్ష్మమ్మ, నాగమణిల ఇంట్లో సహంపక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో చాకలి లక్ష్మమ్మ, దైద నాగమణి, నిజాముద్దీన్,రామనరసమ్మ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే బిఎల్అర్ అదేశాల మేరకు ఈదులగూడెం హౌసింగ్‌బోర్డు 5వ వార్డులోమాజీ కౌన్సిలర్, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి అధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యంతో వండిన వంటలతోసహంపక్తి బోజనం చేశారు. అదే విధంగా పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినసన్న బియ్యం పంపిణీలో భాగంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి,6వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అంబటి వెంకటకృష్ణలు సహంపక్తి చేశారు. వారి వెంట పల్లె శ్రీనివాస్, నాగునాయకశ్రీనివాస్‌రెడ్డిలున్నారు.

# ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్ సర్కార్

*చౌటుప్పల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*



గత ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందిందని పలువురు బిజెపి నాయకులు ఆరోపించారు. స్థానిక 11వ వార్డులో గురువారం ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్దిదారుల నుంచి బిజెపి ఆధ్వర్యంలో దరఖాస్తులను స్వీకరిచే కార్యక్రమాన్ని చేపట్టాలరు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ హామీలకు అమలు కాని సంక్షేమ పథకాలను ప్రకటించి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత పేద, మధ్య తరగతి ప్రజలను మోసగించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సేకరించిన దరఖాస్తులను తహశీల్దార్, ఆర్డిఓ, జిల్లా కలెక్టర్లకు విన్నవించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, సీనియర్ నాయకులు రామనగోని శంకరయ్య, పోలోజు శ్రీధర్‌బాబు, కడారి కల్పన, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ, వనం ధనుంజయ్య, గోశిక పురుషోత్తం, బడుగు కృష్ణ, తడక సురేఖ, గోశిక నీరజ, గోశిక బావనారుషి, గోశిక ధనుంజయ్య, చింతకింది సంపత్, మారగోని గణేష్, పాశం భారత్, పాండాల కిరణ్, రాజపేట ప్రవీణ్ తదితరులున్నారు.

# పట్టాలు ఇచ్చిన లబ్దిదారులకు ఇంటి స్థలాలను కేటాయించాలి

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో పట్టాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేస్తూ గురువారం తహశీల్దార్ కార్యాలయం ముందు లబ్దిదారులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత 19 సం.రాల క్రితం పేదలను గుర్తించి 60 మందికి పైగా సర్వే నెం. 284లో భూ పంపిణీ చేసి ఇంటి స్థలాలను కేటాయించారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో చదును చేసుకునే ప్రయత్నం చేస్తున్న తమను పోలీసులు అడ్డుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన లబ్దిదారులకు ఇండ్ల స్థలాలను చూపించాలని డిమాండ్ చేశారు. లబ్దిదారుల ఆందోళనకు సిపిఎం నాయకయులు దోనూరి నర్సిరెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, దొంతగాని పెద్దులు, దోడ యాదిరెడ్డి, పిట్ట రాములు, శివశెట్టి లాలయ్యలు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో



అమరేందర్, వర్కాల చంద్రశేఖర్, మల్లేశం, కొత్తరపు సాంబశివరావు, సంతోష్, లక్ష్మి, వెంకన్న, జ్యోతి, బురాని, సఫియా, రక్షిత, సాయమ్మ, మల్లయ్య, సాహిగూడెం వెంకటమ్మ, సాంబశివరావు, లోకేష్, వెంకటేశం, రవల్లి, నర్సింహా, శ్రీను తదితరులున్నారు.

# రాజీవ్ యువశక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## : మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డి

*చౌటుప్పల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువశక్తి పథకంను ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన బాధ్యత ముఇన్సపల్ కార్యాలయ సిబ్బంది, బిల్ కలెక్టర్లు, మెస్మా రిసోర్స్ పరుర్సలపై ఉందని మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి అన్నారు. రాజీవ్ యువశక్తి పథకంపై మున్సిపల్ వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, మెస్మా రిసోర్స్ పర్సన్లతో గురువారం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువశక్తి పథకం గురించి ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 14వ తేదీ లోగా దరఖాస్తులు చేసుకునేలా సంపూర్ణ అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

# ప్రజల భద్రతనే లక్ష్యం కార్డెన్ సెర్చ్ లో బైక్ ల పై ఫేక్ నెంబర్ ప్లేట్ల గుర్తింపు

*మిర్యాలగూడ. ఏప్రిల్ 10 ప్రభాతవార్త*



జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు గురువారం తెల్లవారుజామున మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్ ఏరియాలో మిర్యాలగూడ సబ్ డివిజన్ పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు వివరాలను వెల్లడించారు. ప్రజల భద్రతనే లక్ష ్యంగా కార్డన్ సెర్చ్ చేసినట్టు చెప్పారు.. ఇందులో 56 బైకులు, నాలుగు ఆటోలను స్వాధీనం చేసుకొని వన్ టౌన్ స్టేషన్ కు తరలించినట్లు చెప్పారు. 12 బైకులకు ఫేక్ నెంబర్ ప్లేట్ల ను అమర్చినట్లు అదేవిధంగా 44 బైక్ లకు సరైన పత్రాలు లేవన్నారు. వీటిపై విచారణ చేస్తున్నట్లు చెప్పారు. అనుమానిత వ్యక్తులకు అద్దెకు ఇవ్వవద్దన్నారు. పండగవేళ పర్మిషన్ పొందాలని నిర్వాహకులకు సూచించారు. మొత్తం 85 మంది పోలీస్ సిబ్బంది కార్డెన్ సెర్చ్ లో ఉన్నారని చెప్పారు. సీఐ లు పీఎన్ డీ ప్రసాద్, సామ నర్సయ, ఎస్ఐ లు లకుమళ్ళ బిక్షమయ్య.రాంబాబు, శ్రీనివాస్ నాయక్. కృష్ణయ్య లక్ష ్మయ్య, వెంకటేశ్వర్లు. ప్రసాదు తదితరులు

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

*మద్దిరాల /ఏప్రిల్ 10ప్రభాత వార్త:*

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దనితెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. గురువారం నాడు మండలం లోని గుమ్మడవెల్లి, కుక్కడం, మద్దిరాల, కుంటపల్లి, రెడ్డిగూడెం, రామచంద్రాపురం, ముకుందాపురం, జి. కొత్తపల్లి చిన్ననేమిల, చందుపట్ల వివిధ గ్రామాల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఐకెపి కేంద్రాల్లోని వడ్లను అమ్ముకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని సూచించారు రైతులు దాన్యం తెచ్చేటప్పుడు కల్లాల వద్ద ఆరబెట్టుకొని తూర్పు పట్టి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, శితిదిళీ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు ,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధ కిషన్ రావు, తాసిల్దార్ అమిన్ సింగ్, ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, ఏపీఎం మైసయ్య, పచ్చిపాల సుమతి ఎంకన్న,సీసీలు నాగిరెడ్డి రమేష్, ఏవో అనూష రూయి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రైతులు, కొమ్ము వెంకన్న, అమృతమల్లు, రైతులు,హమాలీలు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ పరిరక్షణ కోసమే పాదయాత్ర

కోదాడ, ఏప్రిల్ 10, (ప్రభాతవార్త):

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర చేస్తుందని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. ఏఐసీసీ పిలుపుమేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర రెండు నియోజకవర్గాల సమన్వయకర్తగా గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు తో కలిసి ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర చేస్తున్నారని రాజ్యాంగాన్ని మార్చడం అంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కులను కాలరాయడమే అన్నారు. దేశ స్వాతంత్రం కోసం త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ముప్పు తెచ్చే విధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాలను నెరవేర్చిందని, ముఖ్యంగా మహిళల సంక్షేమం కొరకు అనేక పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని గత పది ఏళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించి లక్షల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. గ్రామ గ్రామాన



కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి తిరిగి బిజెపి, బీఆర్ఎస్ పార్టీల అరాచకాలను ప్రజలందరికీ వివరించాలన్నారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, గంధం యాదగిరి, షాబుద్దీన్, కోటిరెడ్డి, కాంపాటి శ్రీను, మదర్, వెంకటేశ్వర్లు, శ్రీను, రాజు, బాబా, లక్ష్మీ నారాయణ, నిరంజన్, సైదిబాబు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగ రంగ వైభవంగా శ్రీకోదండ రామాలయ వార్షికోత్సవ వేడుకలు

నేరేడుచర్ల ఆగస్టు 10 (ప్రభాతవార్త)

నేరేడుచర్లలో నిర్మించిన శ్రీ కోదండ రామలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాసా శాస్త్రి, ఉపేంద్ర శర్మ ల ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రవసనం పంచామృతా కళాశాలతో దేవతా మూర్తులకు అభిషేకం చేశారు. పట్టు వస్త్రాలతో స్వామివారిని అలంకరించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికపై సీతారాముల శాంతి కళ్యాణ వేడుకలు శాస్త్రోక్తంగావెదమంత్రాలతో సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కన్నుల పండువగా జరిగిన కళ్యాణ వేడుకలను తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. ా భక్తులకు ఆలయ కమిటీ అన్న ప్రసాద వితరణ చేశారు. ఆయా



కార్యక్రమాలలో ఆలయ ధర్మకర్త రాచకొండ నాగ మాధవరావు,ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాచకొండ రామ్మోహన్ రావు, కోశాధికారి టి ఎన్ స్వామి, మురారి శెట్టి రమేష్,పులిజాల వెంకట రమణారావు ,గోళ్ళ సుధాకర్,యాగా శ్రీనివాస రావు, ఉప్పల కృపాకర్, నాగండ్ల శ్రీధర్, యడవల్లి వెంకటరెడ్డి, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, మాశెట్టి సైదయ్య, పొలి శెట్టి వెంకటేశ్వర్లు, చిత్తనూరు సత్యనారాయణ, గుండా



సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాసరావు, పొనుగోటి జంగారావు, రెడ్డిమల్ల వెంకట రమణారెడ్డి, యర్రంశెట్టి సత్యనారాయణ, నిమ్మగడ్డ సుబ్బారావు, మురారిశెట్టి రమేష్, కొణతం చిన్న సీతారామ్ రెడ్డి, కొణతం నారాయణరెడ్డి , భువనగిరి అంజయ్య, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, చిలుమల మల్లారెడ్డి,తాటికొండ సత్యనారాయణ రెడ్డి, యర్రంశెట్టి జానయ్య, రామ్ రెడ్డి, జెట్టి వెంకటేశ్వర్లు , జింకల భాస్కర్, బాలెన సైదులు, కుంకు చిన్నయ్య, మర్రు శ్రీనివాసరావు,కాలం సైదులు, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# నష్టం కొండంత నమోదు గోరంత

## మండలంలో ఎండిన పొలాల వాస్తవ, రికార్డుల పరిస్థితులు

రాజాపేట ఏప్రిల్ 10 (ప్రభాతవా ర్త)

రాజపేట మండలంలో యాసంగి పంట ఎండిపోయిన ఎకరాల సంఖ్య కొండంత ఉంటే వ్యవసాయ శాఖ అధికారులు గోరంత చూపుతూ ప్రభుత్వాన్ని తప్పుతోవ పట్టిస్తూ రైతుల నోట్లో మట్టి కొట్టే విధంగా లెక్కలు నమోదు చేశారు. తీవ్రమైన ఎండలు, భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటి పోవడం వల్ల రాజపేట మండలంలో ఎండిపోయిన వరి పంట ఎకరాల



సంఖ్య రోజురోజుకు పెరిగిపోయింది. కాలువలు లేని రాజపేట మండలానికి వర్షాలు, బోర్లపైనే ఆధారపడి పంటల సేద్యం కొనసాగిస్తారు.





ముందే పరిస్థితిని గమనించిన రైతులు యాసంగి పంటకు తక్కువ సేద్యం చేశారు. సుమారు 22 వేల ఎకరాలను పంట సేద్యం చేయాల్సి ఉండగా, దాదాపు 16 వేల ఎకరాల్లో వరి పంటను రైతులు నాటు వేశారు. కోతల సమయంలో చూస్తే అంతకంతగా దిగుబడి తక్కువ కావడం పంటలు ఎకరాల్లో ఎండిపోవడం రైతులను నష్టాల ఊబిలోకి నెట్టేసింది. భూగర్భ జలాలు పాతాళానికి పోవడంతో ట్యాంకర్ల ద్వారా, మురికి నీటి ద్వారా తమ పొలాలను కాపాడుకునే ప్రయత్నం చేసిన రైతుల ఆశలు అడియాసలు అయ్యాయి. కండ్ల ముందే రోజురోజుకు ఎండిపోతున్న వరి పంట ను చూసి అన్నదాత కుటుంబం ఆందోళన చెందుతూ అప్పుల ఊబిలోకి తీసుకెళ్లాయి. ఎండిపోయిన



పంటల వివరాలను సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను కోరగా కేవలం 35 ఎకరాల్లో పంట మాత్రమే ఎండిపోయిందని లెక్కలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపారు. పరిస్థితిని బట్టి చూస్తే దాదాపు 1000 ఎకరాలకు పైగా వరి పంట ఎండిపోయినట్లు రైతులు చెబుతున్నారు. పరిస్థితిపై ప్రతిపక్ష పార్టీలు గగ్గోలు పెడుతూ క్షేత్ర పరిశీలన చేసి ఆదుకోవాలని డిమాండ్ చేసినప్పటికీ అధికారుల నుండి అధికార పార్టీ నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన ఇప్పటివరకు కనిపించలేదు. దీంతో అప్పులు చేసి సేద్యం చేసిన రైతులు పెట్టుబడి కూడా రాకపోవడంతో భవిష్యత్తు పరిస్థితి పై దిగులు చెందుతున్నారు. పదిమందికి అన్నం పెట్టి అన్నదాత కుటుంబం అన్నమో రామచంద్ర అనే దుస్థితి రాజపేట మండలంలో నెలకొంది. రాజపేట మండలంలోని అన్నదాతల పరిస్థితిపై ఎండిన పంట పొలాల విషయంలో అధికారులు స్పందించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## రేషన్ దుకాణాల వద్ద ప్రధాని మోదీ ఫోటో ఉంచాలి

మఠంపల్లి. ఏప్రిల్ 10 (ప్రభాతవార్త).

సన్నబియ్యం పథకంలో కేంద్రం వాటా 5 కేజీలు ఉన్నందున ప్రధాని మోదీ ఫోటోను రేషన్ దుకాణాల వద్ద ఉంచాలని గురువారం తాసిల్దార్ మంగ రాథోడ్ కు బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు బిజెపి మండల అధ్యక్షుడు వెంకట శివ మాట్లాడుతూ రేషన్ దుకాణాల వద్ద



ప్రధాని ఫోటో తప్పనిసరిగా ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు ఈ కార్యక్ర మంలో సంపతి ఆదినారాయణ పందిరి నరసింహారెడ్డి గుండా కోటేశ్వర రావు తుంగం వీరయ్య నాగమణి పుష్పలత రంగనాయక్ పాల్గొన్నారు

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ, ఏప్రిల్ 10, (ప్రభాతవార్త):

టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 13న ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు నిర్వహించే మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఉద్యోగులు, పెన్షనర్లు తమ కుటుంబ సభ్యులు హెల్త్ కార్డుతో వచ్చినట్లయితే హైదరాబాద్ మెడివిజన్ కంటి ఆసుపత్రి వైద్యులు పరీక్షలు జరిపి శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి హైదరాబాద్ లో అదే రోజు చికిత్స చేయించి ఉచితంగా వాహనం ద్వారా స్వస్థలాలకు పంపించడం జరుగుతుందని, అవకాశాన్ని జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు, పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు అయ్యప్ప జన్మదిన వేడుకలు

కోదాడ, ఏప్రిల్ 10, (ప్రభాతవార్త):

శుక్రవారం అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ మణికంఠ భక్త బృందం సభ్యులు రావెళ్ళ కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలోతెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యురాలు నలమాద ఉత్తం పద్మావతి రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించను నట్లు తెలిపారు పట్టణ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించి స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమం అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సహకా రంతో శ్రీ మణికంఠ భక్త బృందం ఆధ్వర్యంలో దాతల సహకారంతో దిగ్విజయంగా ఐదవ సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు వారు తెలిపారు.

## సన్నబియ్యంతో లబ్దిదారుని ఇంట్లో సహపంక్తి భోజనం



మోటకొండూర్ ఏప్రిల్ 10 (ప్రభాతవార్త)

మ్తండల పరిధిలోని అమ్మనాబోలు గ్రామంలో గురువారం ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి తో కలిసి నిరుపేద లబ్ధిదారుల కుటుంబం తో సహపంక్తి భోజనం చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం చాలా బాగున్నాయని మహిళలు,ఆ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరంజై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో అంబేద్కర్ , గాంధీ చిత్రపటాలను, రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని ర్యాలీ నిర్వహించి వారి విలువలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాస్కరుని రఘునాథరాజు, జిల్లా, మండల నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు కంకాల ఎలేందర్, నేమ్మాని సుబ్రహ్మణ్యం, భూమండ్ల శ్రీనివాస్, బాల్ల రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, శీల బాల క్రిష్ణ, మండల మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అల్పాహారం పంపిణీ

మునగాల ఏప్రిల్ 10 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని కుందాపురం ఇందిరా వృద్ధాశ్రమంలో సామాజిక కార్యకర్త గంధం సైదులు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా అనాథలకు అల్పాహారాన్ని పంపిణీ చేసినట్లు తెలిపారు. పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ సంతోష వేడుకల్లో అనాథల మధ్య జరుపుకుంటే వారికి ఆనందాన్ని పంచినట్లుఅవుతుందన్నారు. అనాథ ఆశ్రమానికి వృద్ధులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధం. శ్రీదేవి వృద్ధాశ్రమం నిర్వాహకులు విజయమ్మ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించు కోవాలి

*మాడుగులపల్లి, ఏప్రిల్ 10ప్రభాతవార్త*



మండలంలోని, గంధ్రవాని గూడెం లో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన, పిఎసి ఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్. ఆయన మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించు కొని, ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధర ను పొందాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు సరైన సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయన వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బట్టు మాధవ రెడ్డి,రవీందర్ రావు రైతులు ఉన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సిపిఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు

*వేములపల్లి, ఏప్రిల్ 10ప్రభాత వార్త:*



తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు ఐకెపి కేంద్రంలోని ధాన్యాని సందర్శించి పరిశీలించారు, గురువారం మండలంలోని సల్కునూరు ఐకెపి కేంద్రాన్ని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, సీనియర్ నాయకులు కనకయ్య మద్దిరాల రంగారెడ్డి,లతో కలిసి పరిశీలించారు,ఐకెపి ధాన్యాన్ని రాసులుగా పోసి రోజులు గడుస్తున్నకాంటాలు వేయకుండా కాలయాపన చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు, వర్షం వస్తే ఐకెపి కేంద్రంలోని ధాన్యం అంతా తడిస్తే నష్టపోయేది రైతులేనని అధికారులకు ఎందుకు అర్థం కావట్లేదని అన్నారు,రాశులపై ఎలాంటి రక్షణ లేకుండా పుట్లకొద్ది ధాన్యం ఎడారిలో పడిఉన్నా కాంటా వేయకుండా ఎందుకు నిరక్ష ్యం చేస్తున్నరని ప్రశ్నించారు, ఐకెపి కేంద్రంలో పోసిన ధాన్యం అనుకోకుండా వర్షం వచ్చి రైతు నష్టపోకుండా ఉండాలంటే వెంటనే కాంటాలు వేయించలని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు మద్దిరాల రంగారెడ్డి మద్దిరాల వెంకటరెడ్డి రైతులు రోశయ్య సత్యం సైదులు చిటికెల యశోద లింగమ్మ లక్ష్మమ్మ కళమ్మ రేఖ ఎల్లయ్య గురజా రాణమ్మ రేఖ నరసయ్య తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

*త్రిపురారం.ప్రభాతవార్త:*

మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో బాది త కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయక చెక్కులను జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు అంబటి సోమయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయనిధి పథకంలో గ్రామానికి చెందిన ఐదు గురికి రూ లక్షా అరవై వేల రూపాయల విలువ గల చెక్కులను స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి సహకారంతో మంజూరు చేయగా వాటిని బాధిత కుటుంబాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంబటి రాము, నాయకులు గుండెబోయిన నగేష్ యాదవ్, కృష్ణ సంతోష్ తదితరులున్నారు.



## ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న మక్లా నాయక్.

*మిర్యాలగూడ, ఏప్రిల్ 10ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం వెంకటాద్రి పాలెం గ్రామానికి చెందిన ధనావత్ మక్లా, ఉస్మానియా యూనివర్సిటీ లో, ప్రొఫసర్ ఎన్. అనిల్ కుమార్ పర్య వేక్షణలో, " రిప్రసెంటేషన్ ఆఫ్ ట్రైబల్స్ ఇన్ ది సెలెక్టెడ్ ఇండియన్ నావెల్స్ ఇన్ ఇంగ్లీష్ " అనే తీసెస్ ను సమర్పించిన ందుకు ఇంగ్లీష్ విభాగం లో, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరెట్ అందుకున్నారు. ఆయన గతం లో, ప్రభుత్వ ఉపాధ్యాయునిగా, 2011 లో డిగ్రీ కళాశాల లో అధ్యాపకునిగా, 2024 నుంచి హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకునిగా కొనసాగుతూ,, ఉస్మానియా యూనివర్సిటీ లో పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ అందుకున్న, ధనావత్ మక్లా ను తోటి ఉద్యగులు ఆనందం దుర్గ ప్రసాద్, ధర్మపురి మధు, సత్యనారాయణ, నరసింహ, కుటుంబ సభ్యులు, బంధువులు పలువురు అభినందనలు తెలిపారు.




## నెలరోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

*కట్టంగూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్1861 అమలులో ఉంటుందని కట్టంగూర్ యస్.ఐ. యం.రవీందర్ గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ అధికారుల ముందస్తు అనుమతి లేనిదే ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు,సమావేశాలు నిర్వహిం చరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడద న్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా యస్.ఐ. సూచించారు. ఈనిషేధ ఉత్తర్వులను చట్టాన్ని ఉల్లంఘించి, ఎవరైనా వినియోగిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మాజీ సర్పంచ్ సోమన్న సేవలు చిరస్మరణీయం

## మాజీ జడ్పీటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ

*కట్టంగూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, దివంగత కాపుగంటి సోమన్న కట్టంగూర్ గ్రామానికి అందించిన సేవలు చిరస్మరణీయమని మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహలు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కట్టంగూర్ లో గురువారం నిర్వహించిన కాపుగంటి సోమన్న 25వ వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొని సోమన్న విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమన్న పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి గట్టిగొర్ల సత్తయ్య, సోమన్న



కుమారులు కాపుగంటి శ్రీను,కాపుగంటి గోపి, కాపుగంటి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివ, అయితగోని నర్సింహ్మా, పోగుల చంద్రయ్య గౌడ్, గోశిక అంజన్ కుమార్, మర్రి రాజు, బుచ్చాల వెంకన్న గౌడ్, కొంపెల్లి యాదయ్య గౌడ్, నమ్ముల సత్యనారాయణ, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, చెరుకు శీను, గంటెకంపు లింగయ్య, కానుగు లింగయ్యగౌడ్, చిత్తలూరి లక్షీ మ్రకాంత్, బొమ్మగంటి మహేశ్, మద్దెల గణేశ్ పాల్గొన్నారు.

## కులంపేరుతో దూషించిన వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష

*కట్టంగూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

2018 సెప్టెంబర్ 17న, గార్లబాయి గూడెం గ్రామానికి చెందిన ఒక బేడ బుడిగ జంగం కులానికి చెందిన వ్యక్తి భూమిలోకి అక్రమముగా ప్రవేశించి, కులము పేరుతో తిట్టిన విషయములో నమోదైన కేసులో నిందితునికి 6 నెలలు జైలుశిక్ష, రూ. 3వేల జరిమాన విధిస్తూ నల్లగొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు జడ్జి యన్.రోజా రమణి గురువారం తీర్పునిచ్చినట్లు కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ తెలిపారు. ఈ కోర్టు తీర్పుకు సంబంధించి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, 2018 సెప్టెంబర్ 17వతేదీన, గార్లబాయిగూడెం గ్రామానికి పాల్వాయి రామ్ రెడ్డి అను అతడు అదే గ్రామానికి చెందిన ఒక బేడ బుడిగ జంగం కులానికి చెందిన వ్యక్తి భూమిలోకి అక్రమముగా ప్రవేశించి, కులము పేరుతో తిట్టిన విషయములో, అప్పటి ఎఎస్ఐ యస్.వెంకన్న కేసు నమోదు చేయగా, అప్పటి నల్లగొండ డీఎస్పీ యస్.సుధాకర్ దర్యాప్తు చేయగా, తదుపరి డిఎస్పీ ఎ.గంగారాం అంతిమ నివేదికను కోర్టులో ఫైల్ చేసినారు. కేసు విచారణ ఆనంతరము ఈ రోజు నేరస్తుడు అయిన పాల్వాయి రామ్ రెడ్డి, అను అతనికి 6 నెలల జైల్ శిక్ష రూ. 3వేల జరిమానా విదించినారు. కేసు విచారణ కు ప్రస్తుత డిఎస్పీ, కె. శివరాంరెడ్డి, శాలిగౌరారం సిఐ కె. కొండల్ రెడ్డి, యస్.ఐ యం.రవీందర్, కోర్టు పిసి, ఆర్. నాగరాజు, లైసన్ ఆఫీసర్ హెచ్.సి. నరేందర్ సహకరించించగా ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పిపి అఖిల వాదించారు.

## మర్రి రాజరత్నంకు ఘన సన్మానం

*కట్టంగూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*



నకిరేకల్ ఇండోర్ స్టేడియం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మండల కేంద్రానికి చెందిన నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి రాజారత్నంని గురువారం కట్టంగూర్ మ ండల కేంద్రం లో మాజీ జడ్పీటిసి మాద యాదగిరి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రాజారత్నం ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివ, అయితగోని నర్సింహ్మా, గోశిక అంజన్ కుమార్, బుచ్చాల వెంకన్నగౌడ్, కొంపెల్లి యాదయ్య గౌడ్, పోగుల చంద్రయ్యగౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీర స్వామి, కానుగు లింగయ్య, మద్దెల గణేశ్ పాల్గొన్నారు.

## ఘనంగా కానుగు లింగయ్యగౌడ్ జన్మదిన వేడుకలు

*కట్టంగూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కానుగు లింగయ్యగౌడ్ జన్మదిన వేడుకలు గురువారం కట్టంగూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టంగూర్ మాజీ జడ్పీటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహలు లింగయ్య గౌడ్ చే కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. వెంకటమ్మ సాగర్, యాదగిరి, పరమేష్ గౌడ్, సత్తయ్య, శ్రీను, గోపి, నరేష్, శివ, అయితగోని నర్సింహ్మా, పాల్గొన్నారు.

# జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

*హుజూర్ నగర్ టౌన్, , ప్రభాతవార్త :*
ఈ నెల 12 న జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు అనుబంధం) జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళి పాళ ధనుంజయ నాయుడు పిలుపు నిచ్చారు. గురువారం ఆయన హుజూ ర్ నగర్ లోని సిపిఐ పార్టీ కార్యాల యం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభల కరపత్రాలను విడు దల చేసిన అనంతరం మాట్లాడుతూ వ్యవసాయం యాంత్రికరణ అయిన తర్వాత జీవించేందు కు రెక్కల కష్టం తప్ప ఇక ఎలాంటి జీవన ఆధారం లేని వ్యవసాయ కార్మికులకు జీవిత భద్రత కల్పించాలని కనీసం సంవత్సరానికి రెండు వందల రోజుల పని కల్పించాల ని, కొలతల తో సంబంధం లేకుండా రోజుకు 700 రూపాయల వేతనం అందించాలని కోరారు. ఉపాధి కూలీలకు



ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నప్పటి కీ కేంద్ర ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకుండా పోయిందన్నారు. ఈ వేసవికాలంలో మండు టెండల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు మంచినీటి సౌకర్యంతో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, టెంట్లు ఏర్పాటు, పనిముట్లు, మెడికల్ కిట్లు అందుబా టులో ఉంచాల్సి న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వ్యవసా య కూలీలకు ఉపాధి ఆదరణ కల్పిం చాల్సి న బాధ్యత ప్రభుత్వాలదేనన్నా రు.12 న జరుగుతున్న జిల్లా వ్యవసా య కార్మికసంఘం మహాసభ లో ఉపా ధి కూలీలు అనుభవిస్తున్న సమస్యల పట్ల చర్చించి భవిష్యత్తు పోరాట కార్య క్రమం రూపొందించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభ కు వ్యవసా య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి (జిల్లా కార్యదర్శి ) బెజవాడ వెంక టేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యు లు బద్దం కృష్ణారెడ్డి హాజరవు తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మం లో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్య దర్శి గుండు వెంకటే శ్వర్లు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రమేష్, నాయకులు కొప్పోజు సూర్య నారాయణ, జడ వెంకన్న, జక్కుల రమేష్, మామిడి నరసయ్య, మామిడి వెంకయ్య జక్కుల రమణ లు పాల్గొన్నారు




## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

*చింతలపాలెం ( ప్రభాత వార్త) ఏప్రిల్ 10:*
ఉమ్మడి వరంగల్ లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు.. బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా లక్షలాదిమందితో నిర్వహించనున్న బిఆర్ఎస్ రజతోత్స వ సభలో పార్టీ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వ , ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమ కార్యాచరణకు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. ఈ సభకు వందలాది మంది హాజరై సభను విజయవంతం చేయాలి అని సూచన చేశారు. గ్రామ గ్రామాన నాయకులు పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసురావు,



మాజీ జెడ్పీటీసీ సైదిరెడ్డి, నియోజకవర్గ లీగల్ అడ్వకేట్ నగేష్, నాయకులు, వెంకటరెడ్డి, రామ కోటిరెడ్డి, సైదా , నరేష్, ఆరోన్, శ్రీను, వెంకటేశ్వర్లు, ఉపేందర్, లాలయ్య , వెంకట రంగ రెడ్డి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

*.చింతలపాలెం ( ప్రభాత వార్త) ఏప్రిల్ 10:*
కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన డిమాండ్ చేశారు గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలకు వెంటనే తగ్గించాలని, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ బండలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రం లో అధికారం లో వున్న బిజెపి ప్రభుత్వం, పెట్రోల్, డీజిల్, రెండు రూపాయలు పెంచి వంట గ్యాస్ ధరలను 50 రూపాయలకు పెరగటం మూలాన పేద ప్రజల పైన భారం మోపడం సరి కాదన్నారు. కార్పొరేట్ శక్తులకు, భూస్వామ్య వ్యవస్థకు తలవంచి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలను అణచివేతకు గురి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక వర్గం ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పట్టించుకోకుండా, నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజల పై మరింత ఆర్థిక భారాన్ని మోపుతన్నారన్నారు. పెంచిన వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని లేనియెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా



కార్యవర్గ సభ్యులు ఉస్తేల.నారాయణరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి చింతిరాల రవి, నాయకులు దొంగల అంకరాజు, చిత్తులూరి వీరబాబు , భీమ్ శెట్టి సత్యం , తాళ్లూరి సత్యం, గంధం కొండలు, వెంకటరెడ్డి, తన్నీరు శివ రాకేష్, రమేష్ , నాగిరెడ్డి , వెంకటి కొండలు శ్రీనివాస్ రెడ్డి , మహిళా సంఘం నాయకురాలు హైమావతి, సీతమ్మ , అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం జరిగింది

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

*హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్10,ప్రభాతవార్త:*



మండలంలోని వేపలసింగారం గ్రామానికి చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన చెక్కులను మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి, మాజీ ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి లు అందించారు. గురువారం గ్రామానికి చెందిన దొండపాటి సుజాత, సోము ధనలక్ష్మి, కర్పూరపు లక్ష్మి లకు ఒక్కొక్కరికి రూ.100116 ల చెక్కులను పంపిణీ చేశారు. సిఎంఆర్ఎఫ్ నిధుల నుంచి మంజూరైన రూ 60 వేల చెక్కును యర్రబోలు సైదమ్మ కు అందించారు. కాంగ్రెస్ పార్టీ పేదల ప్రభుత్వమని, ప్రజాప్రభుత్వం ద్వారా పేదలకు సంక్షేమపథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి పథకం నిలుస్తుందని, మంత్రి ఉత్తమ్ సహకారంతో సంక్షేమపథకాలు అందరికీ అందించేలా కృషిచేస్తున్నట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించాలి

*మేళ్లచెరువు ఏప్రిల్ 10 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. రామాపురంలో 191 మంది పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, లబ్దిదారులంతా వెంటనే ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కార్యదర్శి దొంతగాని శ్యాంకుమార్, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసాయినాథుని పల్లకీ సేవ ఉత్సవం

*మేళ్లచెరువు ఏప్రిల్ 10 ప్రభాతవార్త*



మేళ్లచెరువులోగల శ్రీసాయి బాబా ఆలయంలో, రామాపురం గ్రామంలో గల శ్రీసాయి బాబా ఆలయంలో గురువారం పల్లకీ సేవ ఉత్సవములు, పాలాభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీసీతారామ ఆలయంలో, శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళా్యణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, సీతారాముల కళ్యాణ మహోత్సవ ముగింపు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ, శివవిష్ణువర్ధ నశర్మ, శివధనుంజయశర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు ,మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. ఏప్రిల్ 10 ప్రభాతవార్త:*
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి, చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ

## క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

*గరిడేపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*



ప్రజలు క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ వి నరేష్ సూచించారు. కోనాయిగూడెం గ్రామంలో క్షయ వ్యాధి నిర్ధారణ క్యాంపు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి అనుమానిత లక్షణాలు ఉన్న 18 మంది వ్యక్తులకు పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ప్రధానంగా రెండు వారాల నుంచి తెమడతో కూడిన దగ్గు రాత్రిపూట జ్వరం రావడం బరువు తగ్గడం తగ్గినప్పుడు రక్తం పడడం ఆకలి మందగించడం లక్షణాలు ఉన్నవారు తప్పకుండా టి బి నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలని కోరారు. ఈ పరీక్షలను ఉచితంగా చేస్తామని వ్యాధి నిర్ధారణ అయినట్లయితే వారికి ఉచితంగా ఆరు నెలల పాటు మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆరు నెలలపాటు క్రమం తప్పకుండా మందులు వాడినట్లయితే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. అనుమానిత లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ క్యాంపు లో భాగంగా బిపి, షుగర్ పరీక్షలు చేయించుకునే అవకాశం ఉందన్నారు. ఈ పరీక్షలను కూడా ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ఎం శారద, సూపర్వైజర్ ఎం అంజయ్య గౌడ్, ఎల్ ఉపేందర్, ఏ ఎన్ ఎం సైదమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు వరం కళ్యాణ లక్ష్మి



*నేరేడుచర్ల ఏప్రిల్ 10 ప్రభాత వార్త*
పెదింటి ఆడ పడుచు లకుకాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే వరము కళ్యాణ లక్ష్మి అనినెరడుచర్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కును 11వ వార్డుకు చెందిన కల్లూరి పద్మ కు మునిసిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డిలతో కలిసి వారికి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోనేరేడుచర్ల పట్టణం అన్ని రంగాలలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దూసుకెళ్తుందని, అర్హులైన పేదలందరు సన్న బియ్యం అందు తున్నాయని, నేడు మహిళలు ఉచిత బస్సుల్లో ప్రయాణం ప్రయాణిస్తున్నారని, ఉచిత విద్యుత్ తో పేదలందరికీ ఉచిత కరెంటు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆకారపు వెంకటేశ్వర్లు, చింతమల్ల సైదులు బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరే కృష్ణారెడ్డి, షేక్ ఇస్తియాక్, శ్రీరామ్ రెడ్డి, సుఖేందర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# బంటు గూడెం దారి ఖబ్జాపై ప్రజల నిరసన



*రాజపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

నాలుగు తరాల నుండి తమ గూడానికి ఉన్న దారి కబ్జాకు గురి కావడం తో ఆందోళన చెందిన గ్రామస్తులు తమ నిరసన వ్యక్తం చేశారు. రాజాపేట మధిర గ్రామమైన బంటు గూడెం కు వెళ్లే దారి కబ్జాకు గురైందని వెంటనే న్యాయం చేయాలని కోరుతూ బంటు గూడెం గ్రామస్తులు గురువారం తహసీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా తమకు అన్యాయం జరుగుతుందంటూ నినాదాలు చేశారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన తహసీల్దార్ ఇంద్రకర్ అనిత వెంటనే సంఘటన స్థలంకు వెళ్లి విచారణ జరిపి పంచనామా రిపోర్టును సిద్ధం చేయాలని ఆర్ఐ రమేష్ ను ఆదేశించారు. నర్సాపురం గ్రామానికి వెళ్లే బిటి రోడ్డు నుండి బంటు గూడెం కు వెళ్లే సుమారు 400 సంవత్సరాల చరిత్ర గల బాట ఉందని గ్రామస్తులు ఫిర్యాదుల పేర్కొన్నారు. రాజపేట గ్రామస్తులు, పెద్దలు, బంటు గూడెం పై అవగాహన ఉన్నవారు విచారణకు హాజరై 30 ఇండ్లు గల బంటు గూడెంకు 50 సంవత్సరాలకు పైగా బాట ఉందని గ్రామస్తులు ఆ బాటవెంటే రాకపోకలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయంపై పంచనామా జరిపి సాక్షాలను సేకరించిన ఆర్ఐ రమేష్ నివేదికను తహసిల్దార్ ఇంద్రకర్ అనితకు తెలిపారు. బాటను కబ్జా చేస్తూ సంధిల బాలరాజు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ఖడీలను బంటు గూడెం వాసులు ఆర్ ఐ సమక్షంలోనే తొలగించారు. సంఘటన స్థలం వద్దకు పోలీసులు కూడా వచ్చారు. గూడెంకు వెళ్లే బాటను కబ్జా చేయడం దారుణమని, గూడెం పుట్టినప్పటి నుండి బాట ఉందని బంటు గూడెం వాసులు చెప్పారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమని హెచ్చరించారు. తమకు అన్యాయం చేయొద్దని బాటను కబ్జా చేయొద్దని ప్రజలు వేడుకున్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం.. ప్రభుత్వ విప్

*మోటకొండూర్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని, రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలో గురువారం వంగపల్లి పి ఎ సి ఎస్ మరియు ఆలేరు పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో అమ్మనబోలు గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని, రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే ధాన్యాన్ని విక్రయించుకొని మద్దతు ధర పొందాలని అన్నారు ఈ ప్రజా ప్రభుత్వంలో ఏ



రైతు కూడా ఇబ్బంది పడద్దని రైతులకు ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. మండల కేంద్రంలో పి ఎ సి ఎస్ సొసైటీని ఏర్పాటు చేసి భవన నిర్మాణం కు నిధులు కేటాయించాలని రైతుల కోరారు సానుకూలంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్పందించి సొసైటీ తో పాటు భవన నిర్మాణానికి నిధులను కేటాయిస్తామని రైతులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, ఆలేరు పి ఎ సి ఎస్ చైర్మన్ మోలగాని మల్లేష్ గౌడ్, వంగపల్లి పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ ఎగ్గిడి బాలయ్య, మండల పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాస్కరుని రఘునాథరాజు, జిల్లా పరిషత్ సి ఈ ఓ శోభా రాణి ,తహసిల్దార్ నాగ జ్యోతి, యం పి డి ఓ ఇందిర, ఎ ఓ రమాదేవి, ఆర్ ఐలు ఆసీఫ్, రామారావు, జిల్లా, మండల నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు కోంతం మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు కంకాల ఎలేందర్, నేమ్మాని సుబ్రహ్మణ్యం, భూమండ్ల శ్రీనివాస్, బాల్ద రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, సీఈవో భద్రారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు బొబ్బల యాదిరెడ్డి, అనిత కృష్ణారెడ్డి, సత్తిరెడ్డి, రమేష్, మండల మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, నాయకులు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దళారులకు అమ్మి మోసపోవద్దు: ఎమ్మెల్యే

*ఆలేరు ఏప్రిల్ 10 ప్రభాతవార్త*



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే ప్రభుత్య విప్ బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం కొలనుపాక గ్రామం లో పిఏసిఎస్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎంతగానో కృషిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, పి ఏ సీ ఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం, డైరెక్టర్ లు ఎగ్గిడి యాదగిరి, సుంచు కిష్టయ్య, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు వెంకటేశ్వరరాజు, మాజి ఎంపీటీసీ అరె ప్రశాంత్, గంధమల అశోక్, జహంగీర్, నవీన్, ఎఫ్ పి ఓ చైర్మన్ వస్పరి స్వామి, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

*ఆలేరు ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించాలని బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమార స్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. " గావ్ చలో అభియాన్ "కార్యక్రమాన్ని గురువారం కొలనుపాక గ్రామం లో నిర్వహించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు స్వచ్ఛభారత్ తో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తిరుగుతూ వివరించారు. గ్రామంలోరచ్చబండ నిర్వహించారు. గ్రామంలోనీ పెద్దవాగు తోపాటు పితంబరం వాగులపై బ్రిడ్జిలు నిర్మించాలని, చెరువులు కుంటలు నింపాలని గృహ అవసర నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కొలనుపాక గ్రామాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా ప్రకటించాలన్నారు. బిజెపి సీనియర్ నాయకులు శ్యామల మాధవరెడ్డినిశాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంకిరెడ్డి శ్రీనివాస్ లక్ష్మి తెరాల శంకర్ , బైరి మహేంద్రగౌడ్ శేషత్వ అమరేందర్ శ్రీకాంత్ మాస పేట రాజు కంతి రవి, మిట్టపల్లి భాస్కర్ సుదగాని రాజు గౌడ్ అంకం రాజు కళ్లెం యాదగిరి తేరాల నరసింహులు, గడ్డం సందీప్, కాంద్రాజు శ్రీను, రామకృష్ణ,గాజుల సారయ్య కృష్ణమూర్తి గాదే వాసు,రామకృష్ణ చౌడబోయిన భాను శివ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శం

*తుర్కపల్లి, ఏప్రిల్ 10 ప్రభాత వార్త*

భ్రారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం నాగాయపల్లి, నాగయ్య పల్లి తండా, గోపాల్ పురం గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను నిర్వహించారు భారత రాజ్యాంగం ప్రపంచంలో గొప్ప రాజ్యాంగం అని ,అలాంటి రాజ్యాంగాన్ని రక్షి ంచుకోవడం మన అందరి హక్కు బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్, పనగట్ల సుదర్శన్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ డొంకని వెంకటేష్ ,ఓ బి సి మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, ఎసి సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు, నాయకులు గడ్డమీది నిఖిల్ గౌడ్, మహేందర్, మన్నే మహేష్ ,పాంగల బాలకృష్ణ, గురు శ్రీశైలం యాదవ్, బద్రి సాయి, మోత్కుపల్లి వెంకటేశం, నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్తోనే సాధ్యం

*.ఆలేరు ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్తోనే సాధ్యమని ఇంచార్జ్ జంగా రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, లు అన్నారు. జై బాబు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమంలో భాగంగా గురువారం ఆలేరు మున్సిపాలిటీ లో పాదయాత్ర నిర్వహించారు. రాజ్యాంగాన్ని పరిరక్షి ంచే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ పై బిజెపి అగ్ర నేత అమిత్ షా చేసిన వాక్యాలు అహంకారపూరితమైనవి అన్నారు. ఈ కార్యక్రమంలో కే వెంకటేశ్వర్ రాజు కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి. కట్టే గుమ్ముల సాగర్ రెడ్డి. ద్వారపు శంకర్. చిలుక

## యాదగిరి గుట్ట



## బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి శంకుస్థాపన

*రాజాపేట, ఏప్రిల్ 10 ప్రభాతవా ర్త*



రాజపేట మండలంపాముకుంట గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగా గురువారం శంకుస్థాపన నిర్వహించారు. కుల పెద్దలు, గ్రామం పెద్దల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాముకుంట గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి శంకుస్థాపన రాజాపేట, ఏప్రిల్ 10 ప్రభాతవా రాజపేట మండలంపాముకుంట గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగా గురువారం శంకుస్థాపన నిర్వహించారు. కుల పెద్దలు, గ్రామం పెద్దల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాముకుంట ( పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్

*రాజపేట, ఏప్రిల్ 10 ప్రభాతవా ర్త*



రాజపేట మండలం లో కొత్తజాల. జాల .బూరుగుపల్లి గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు. ఎ. ఎం. సి. డైరెక్టర్లు పాల్గొన్నారు. తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

## . భార్య మృతితో నమ్ముకున్న కళను వదిలి పొట్ట తిప్పలకు ఐలయ్య కష్టాలు

*రాజపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*



రాజపేట మండల కేంద్రానికి చెందిన చింతల ఐలయ్య తన 72వ యేట పొట్ట తిప్పల కోసం నిత్యం కష్టపడుతున్నాడు. బాగోతము, బుర్రకథలు తన తండ్రి తాత వారసత్వాన్ని కొనసాగిస్తూ భార్య పోచమ్మ జీవించి ఉన్నంతవరకు కొనసాగించాడు. ఇటీవల తన భార్య మృతితో బుర్రకథలు బాగోతాలకు ఆదరణ కరువు, సహధర్మచారిని లేకపోవడం, ఆరోగ్యం సహకరించకపోవడం కారణాలతో పొట్టకూటి కోసం నిత్యం తిప్పలు పడుతున్నాడు. చిన్న మోపెడ్ వాహన0 పై ఖిఖికుడుకలకు చెక్కరి అంటూఖిఖి కొబ్బరి సేకరించి చెక్కరిని అందజేస్తూ తన జీవనం అతి కష్టంపై కొనసాగిస్తున్నాడు. ఇరుగు పొరుగు జిల్లాలలోని గ్రామాలలో కూడా తన భార్యతో కలిసి బాగోతము, బుర్రకథలు అనేక సార్లు చెప్పినట్లు 216, 516, 1, 116 రూపాయలకు ప్రదర్శించనున్నట్లు చెప్పారు. తన ముగ్గురు కొడుకులలో ఒకరు చనిపోగా ఇద్దరు కూలి పనులు చేసుకుంటున్నారని ఐలయ్య చెప్పారు. ఐలయ్య పరిస్థితి తెలిసిన, విన్నవారు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు.

## కొండపురం గ్రామస్తుల ధర్నా

*మోటకొండూర్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కొండపురంలో గ్రామంలో బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గడ్డెటి నర్సమ్మ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కొండాపురం గ్రామస్తులు, బందువులు రాయిగిరి మోత్కూర్ ప్రదాన రోడ్డు పై ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడగా యాదగిరిగుట్ట ఏసిపి రమేష్, ఎస్ ఐ ఉపేందర్ లు రంగంలోకి దిగి గ్రామస్తులు, స్థానికులతో మాట్లాడి బాదితులకు న్యాయం చేస్తామని ధర్నాను విరమింపజేశారు.

# రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీ చారిత్రాత్మక నిర్ణయం

*. నాగారం ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

రాజ్యాంగ పరిరక్షణకు ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ పానుగంటి నరసింహ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని డి కొత్తపల్లి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధన్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా కేంద్రంలోని బీజేపీ నేతలు విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నుతోంది అన్నారు.ప్రజాస్వామ్యవాదులు మేల్కొని బి జె పి కుట్రలను తిప్పికొట్టలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం మార్పు వలన దేశానికి జరిగే నష్టాన్ని రాహుల్ గాంధీ మందుగానే పసిగట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మండల బీసీ సెల్ అధ్యక్షుడు కొండ మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి నాతి వెంకన్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాజుల వీరయ్య కన్నెబోయిన వెంకట భిక్షం, పసుపులేటి వెంకటరెడ్డి, యలమకంటి సోమయ్య,భయ్యం వెంకన్న,ఆకుల శ్రీను కన్నెబోయిన రమేష్, చిత్తలూరి ఎల్లయ్య, బెల్లి సైదులు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్ గైగుల లింగయ్య టి పి సి సి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్, ఎన్ ఎస్ ఫౌండేషన్



యు ఐ మండల అధ్యక్షులు మొదీల విజయ్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దేవరకొండ కిరణ్ , యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జక్కలి నరేష్, ఆకుల వెంకన్న,దేవరకొండ మల్లయ్య లింగాల అంజయ్య గైగుల్ల నాగయ్య, చిత్తలూరి వెంకన్న, ఉపేందర్, నాగేష్,మహేష్ ,రవి కలింగం, నరసింహ, నవీన్, నేపాల్ వెంకన్న, మహేష్, పరమేష్ కోటయ్య, దేవరకొండ నవీన్ ,లింగస్వామి,సతీష్, గద్దల సైదులు,ఉయ్యాల సుదర్శన్, కిరణ్,చిప్పలపల్లి అంజయ్య, చిప్పలపల్లి ఉపేందర్, దారం రమేష్, పాల్వాయి పరశురాములు, బైరబోయిన సత్తయ్య,అనంతుల వెంకటయ్య, ఆవుల నరేష్, దున్నపోతుల చంద్రశేఖర్, చిప్పలపల్లి శ్రీకాంత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త



# మైనార్టీలకు రక్షణ కల్పించాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



సూర్యాపేట పట్టణ కేంద్రం లోని శాంతి నగర్ బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన పాస్టర్స్ సమావేశంలో తెలంగాణా ఆంధ్ర రెండు రాష్ట్రాల సువార్త చర్చ్ కో ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ మైనారిటీలకు కేంద్ర,రెండు రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలనీ ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.అనంతరం బిషప్ దుర్గం ప్రభాకర్ భారతదేశం అభివృద్ధి కోరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్, హుజూర్నగర్ నియోజకవర్గ గౌరవ సలహాదారులు రెవ ఉటుకూరి రాజు,పాస్టర్ సి. హెచ్. కిరణ్ కుమార్, రెవ. పంది మార్క్, బోడ లూకా, డి. జాన్ ప్రకాష్, చింత మనిషే, పి. వి. బోయాజ్, పాస్టర్ కొండేటి లాజర్, యం. రూబెన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ చాంపులాల్ జాతర

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలోని లక్షీ ్మ నాయక్ తండ పరిధిలోని గుడి తండాలో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ చాంపులాల్ మహారాజ్ పండుగ మహోత్సవం స్థానిక గుడి వద్ద గిరిజన సంప్రదాయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు .ఈ వేడుకల్లో భక్తులు గిరిజనుల సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా శ్రీశ్రీశ్రీ చంపులాల్ జయంతి ఉత్సవాల్లో భక్తులు వారి మొక్కలను చెల్లించుకొని వేలాదిమంది ప్రజలతో కలసి డప్పు చప్పులతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు . ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ జాతర వేడుకలో దేవుని వేడుకొని మొక్కలు చెల్లించుకొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన చంపులాల్ 150 సంవత్సరాలు చరిత్ర కలిగిన దేవుడి గుడికి అభివృద్ధికి నిధులను పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ నుండి ప్రభుత్వం తరఫున కోటి రూపాయలు మంజూరు చేయించి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ముదిరెడ్డి రమణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, జ్యోతి కరుణాకర్, వల్దాసు దేవేందర్, యాట ఉపేందర్, సైదిరెడ్డి, పిల్లల రమేష్ నాయుడు, ధర్మానాయక్, చివేముల మండల కాంగ్రెస్ నాయకులు ధరావత్ రవీందర్ నాయక్, మోహన్ నాయక్, అనిల్ నాయక్, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పనులను వాటర్ షెడ్ పద్ధతిలో గుర్తించాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



యుక్తధార పోర్టల్ ద్వారా ఉపాధి హామీ పనులను వాటర్ షెడ్ పద్దతిలో గుర్తించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరం నందు 23 మండలాల ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్ కు యుక్త ధార శిక్షణ తరగతులలో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీలో వివధ పనులు వాటర్ షెడ్ పద్ధతి లో ఎత్తు పల్లాల నుండి దిగువపల్లం వరకు సంబంధించిన పనులను,వాటర్ షెడ్ కాన్సెప్ట్ లో భాగంగా యుక్తధార పోర్టల్ లో గుర్తించవలసిందిగా, ఉపాధి హామీలో వాటర్ షెడ్ పద్ధతి ప్రకారం గా ఎన్ ఆర్ ఎం హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ ను గుర్తించవలసిందిగా చెప్పారు. అదే విధంగా ఇవే పనులను జిల్లాలో,మండలాలలో,గ్రామాలలో అమలు చేసే విధముగా చూడాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# అకాల వర్షానికి తడిసిన ధాన్యం

*నాగారం ఏప్రిల్ 10 ప్రభాత వా*



గ్తురువారం సాయంత్రం కురిసిన ఆకాల వర్షానికి మండల పరిధిలోని వర్ధమానుకోట ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబోసుకున్న ధాన్యం తడిసి ముద్దయినాయి. ఆరు కాలం కష్టపడి పండించిన ధాన్య అకాల వర్షానికి నీట మునిగిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని వర్షాల బారి నుండి కాపాడుకునేందుకు టార్పాలిన్ పట్టాలను కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలని కోరారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలి

*.నాగారం ఏప్రిల్ 10 ప్రభాత వార్త*



రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలి అని ఎ పి ఎం శోభరాణి అన్నారు.గురువారం మండల పరిధిలోని పసునూరు చెన్నపురం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యం తేమ శాతం తక్కువ ఉండే విధంగా చూసుకోవాలి అని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద కనీస వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాస్ సిసి గిరి మండల పార్టీ అధ్యక్షుడు తోడుసు లింగయ్య పానుగంటి నరసింహారెడ్డి జంపాల రవి ఎలమకంటి సోమన్న ఏగూరి మంజుల బత్తుల కరుణాకర్ లక్ష్మి కాంత్ నాతి వెంకన్న భయం వెంకన్న పొదిల నరేష్ దారం రమేష్ శ్రీలత కరుణ అశ్విని పూలమ్మ రేణుక శోభా ఉపేంద్ర రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

*మాతనకల్ ఏప్రిల్ 10 ప్రభాత వార్త.*



రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు గురువారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల పరిధిలోని చిల్పకుంట్ల ఎఫ్ బి ఓ ఆధ్వర్యంలో సోమ్లాతండలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పించే మద్దతు ధర రైతులు పొందాలని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చూసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి ఎమ్మార్వో శ్రీనివాస్ రావు సీఈఓ వెంకన్న చంద్రశేఖర్ వజీర్ భవ్య నాయకులు గూగుల్ కృష్ణ నాయక్ నాగమల్లు సుదర్శన్ రెడ్డి వెంకన్న సైదులు బంటు బద్రి నారాయణ రాజు నాయక్ రమేష్ లింగరాజు గణేష్ సందీప్ తదితరులు పాల్గొన్నారు

# రైతులు పండించిన చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.

*మోతె ఏప్రిల్ 11 ప్రభాత వార్త..*

రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి , తహసిల్దార్ శ్రీకాంత్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నామవరం, రాఘవ పురం ఎక్స్ రోడ్ ,సిరికొండ ఉర్లుగొండ, నరసింహపురం, బుర్కచర్ల, రాంపురం తండా, గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తాలు లేకుండా 17!! తేమ ఉండేటట్లు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలనే అమ్ముకున్నట్లయితే క్వింటాకు కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి రూ.2320 బి గ్రేడ్ కి రకానికి రూ.2300 లభిస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు కొండపల్లి వెంకటరెడ్డి,శ్రీధర్ రెడ్డి , ఏ ఓ అరుణ,సీఈఓ లు బాణాల అనంతరెడ్డి ,దోసపాటి ఉపేందర్ ఏపీయం వెంకయ్య, ఆర్ ఐ రమేష్ ,ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి , పులి ఈధయ్య గౌడ్ , మామిడి వెంకటేశ్వర్లు , తుమ్మేటి అశోక్ రెడ్డి , పురుషోత్తమరావు, గురు కృష్ణ ,మేకల శ్రీనివాస్, మహిళా సంఘాలు, నిర్వాహకులు ,రైతులు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం కాంట్రాక్ట్ ప్రొఫెసర్ల బంద్

## మహిళా ఫ్యాకల్టీ అరెస్టుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 10

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ప్రొఫెసర్లు రాష్ట్రవ్యాప్తంగా బంద్ చేపట్టారు. ఇటీవల మహిళా ఫ్యాకల్టీ సభ్యురాలిని అరెస్ట్ చేసిన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఈ బంద్‌ను నిర్వహిస్తున్నారు. కాంట్రాక్ట్ ప్రొఫెసర్ల జేఏసీ నేత డాక్టర్ చింత శ్యామ్ సుందర్ మాట్లాడుతూ, మహిళా బోధన సిబ్బందిపై దాడులు, అరెస్టులు పట్ల మేము తెలికపాటి స్పందన చూపించము. ఇది మహిళా ఉద్యోగుల హక్కులపై దాడిగా మేం చూస్తున్నాం," అని పేర్కొన్నారు. నిన్న హైదరాబాద్‌లోని మాసాబ్‌ట్యాంక్‌లో ఉన్న ఉన్నత విద్యామండలి కార్యాలయాన్ని జేఏసీ సభ్యులు ముట్టడి చేసి, కార్యాలయం ఎదుట



బైఠాయించి నిరసన తెలిపారు. ఆందోళనలో పాల్గొన్నవారిని పోలీసులు అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.

ప్రధాన డిమాండ్లు: కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను తక్షణమే రెగ్యులర్ చేయాలి, జివో నెం.21ను వెంటనే రద్దు చేయాలనిజేఏసీ స్పష్టంగా హెచ్చరించింది. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తూ బంద్ కొనసాగుతుందని వారు తెలిపారు.

# ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 10

భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలను చేపట్టి విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు ఎంజియు, ఎన్ఎస్ఎస్ అధికారులు. గురువారం ఎంజియులో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవలి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ అందరి మన్ననలను పొందిన అధికారి వీరాస్వామిని అభినందించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా॥మద్దిలేటి, రిజిస్ట్రార్ అల్వాల రవి తదితరులు మాట్లాడుతూ బొడ్డు వీరాస్వామి అనే ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన వ్యక్తి తన చిన్న తనం నుంచే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ మహాత్మ గాంధీ యూనివర్సిటీ లో ఎమ్మెస్సీ ఫిజిక్స్ పూర్తి చేసుకొని తొమ్మిది సంవత్సరాలుగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలోని సైన్స్ కళాశాలలో భౌతిక శాస్త్రం, విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా బోధన అధ్యాపకులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. అదే విధంగా ఎన్నో సేవా



కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులకు సమస్యల పట్ల, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను కల్పిస్తూ అందరికి స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఎన్ఎస్ఎస్ యునిట్ 4ప్రోగ్రాం ఆఫీసర్ గా విధులు నిర్వతిస్తున్నారని తెలిపారు. వారు ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ప్రేమ్ సాగర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన బండ నరేందర్ రెడ్డి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 10



నార్కట్ పల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన భాషపాక మల్లయ్య, శ్రీపతి అంజయ్య గార్లు ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలుపుతూ ధైర్యం కలిగించారు జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ బండ నరేందర్ రెడ్డి. ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హోండా షోరూం అందించే ఆఫర్ ను సద్వినియోగం చేసుకోవాలి.

మిర్యాలగూడ. ప్రభాతవార్త:

మిర్యాలగూడ పట్టణంలోని మేరెడ్డి హోండా షోరూం రైతన్నల సౌకర్యార్థం అందించే తగ్గింపు ఆఫర్ ను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక హోండా షోరూం మేనేజింగ్ డైరెక్టర్ మేరెడ్డి రాహుల్ రెడ్డి కోరారు. గురువారం స్థానికంగా ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ రైతులకు ఉపయోగపడేలా ప్రస్తుత సీజన్ లో రైస్ మిల్లుల్లో ధాన్యం విక్రయించి న రైతులు విక్రయ రసీదు పత్రంతో హోండా ద్విచక్ర వాహనం కొనుగోలు పై రూ




1,500/ నగదు రాయితీతో పాటు తక్కువ వడ్డీ రేటు తో రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం

## రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్

మిర్యాలగూడ. ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం అని మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ అన్నారు. గురువారం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అధ్యక్షతన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ల సమక్షంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి మిల్లర్ లకు పలు సూచన లు చేశారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఉన్నత అధికారుల సూచన మేరకు రైతులు పండించిన ధాన్యం అంతా కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. హెచ్ ఎం టి మినహా సన్నరకం ధాన్యానికి మద్దతుధర అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రములో బియ్యం ధరలు తగ్గినప్పటికి రైతుల సంక్షేమం కోసం మద్దతు ధర చెల్లింపుకు తాము కట్టుబడి ఉంటామన్నారు. రైతులు కూడా మిల్లర్లకు సహకరిస్తూ ఒకే మిల్లుకు వందలాది ట్రాక్టర్లు తేవద్దు అన్నారు. దిగుమతి స్టోరేజ్ సమస్యలు గుర్తించి రైతులు తాము సూచించిన మిల్లులకు ధాన్యం తరలించాలని కోరారు. కార్యక్రమంలో డిఎస్పి రాజశేఖర్ రాజు, అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి బోగవల్లి వెంకటరమణ చౌదరి, తహశీల్దార్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీకి పునర్‌వైభవం రానుంది

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 10

తెలంగాణ తెలుగుదేశం పార్టీకి నకిరేకల్ నియోజకవర్గంలో పునర్ వైభవం రానుందని జోస్యం చెప్పారు ఆ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఎస్సీ సెల్ నాయకులు చింత లక్ష్మణ్. గురువారంతెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు మరియు తిరుమల తిరుపతి దేవస్థాన బోర్డు డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ



జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డిల ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గ చిట్యాల మండలానికి చెందిన రుద్రవరం యాదగిరి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయన చేరికపై నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీకి పునర్ వైభవం రానుందని భువనగిరి పార్లమెంటు ఎస్సీ సెల్ నాయకులు చింత లక్ష్మణ్ తదితర నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# కొనసాగుతున్న పోషణ పక్షోత్సవాలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 10



మండలంలోని వివిధ గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ పక్షోత్సవాలు కొనసాగుతున్నాయి. కార్యక్రమాలలో భాగంగా గురువారం మండలంలోని నక్కలపల్లి, చిన్న తుమ్మలగూడెం గ్రామపంచాయతీల పరిధిలో పోషణ పక్షం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో గర్భిణీలకు బాలింతలకు కిశోర బాలికలకు రక్తహీనత గురించి పరిశుభ్రత గురించి పోషకాహారం గురించి వివరించి అవగాహన కల్పించారు. పోషణ పక్షంలో భాగంగా కిశోర బాలికలచే ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా అంగన్వాడి కేంద్రాల టీచర్లు లక్ష్మి, రేణుక, రజిత, సువర్ణ తదితరులుపాల్గొన్నారు.

# వాల్ రైటింగ్ ప్రారంభం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 10

"చలో వరంగల్" ఈనెల 27 న వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు నార్కెట్‌పల్లి పట్టణంలో "చలో వరంగల్" వాల్ రైటింగ్‌ను గురువారం నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు అభిమానులు రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# హాస్టల్ సమస్యలను తీర్చాలని వినతి పత్రం అందజేత

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 10



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో హాస్టల్ డైరెక్టర్‌కు హాస్టల్ సమస్యలను వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు హనుమాన్, మోహన్ మాట్లాడుతూ యూనివర్సిటీలోని హాస్టల్స్ లో త్రాగునీరు, క్లీనింగ్, నూతన మెస్ బిల్డింగ్ మరికొన్ని సమస్యలతో విద్యార్థులు అవస్థలకు గురవుతున్నారు అని వారు అన్నారు. కావున హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వారు హెచ్చరించారు, లేని యెడల రానున్న రోజుల్లో విద్యార్థి పరిషత్ ఉద్యమానికి శ్రీకారం చుడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఛత్రపతి, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు విజయ్, వెంకట్, ప్రత్యూష, శ్రీ పాల్గొన్నారు.

# పేదవాడింటికి బిజెపి ప్రభుత్వం గావ్ చలో బస్తి చలో: కాసం

*బొమ్మలరామారం ఏప్రిల్ 10 ప్రభాతవార్త :*

ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ప్రజల వద్దకు తీసుకుపోవడమే గావ్ చలో బస్తి చలో ఉద్దేశమని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం బొమ్మలరామారం మండలంలోని చౌదర్పల్లి గ్రామంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు మాలోత్ వినోద్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన గావ్ చలో బస్తి చలో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలైన లేబర్ ఇన్సూరెన్స్ పిఎం కిసాన్ రేషన్ బియ్యం లో కేంద్ర ప్రభుత్వం వాటా ఎఫ్సీఐ మద్దతు ధర కు వడ్లు కొనుగోలు గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధుల గురించి కార్యకర్తలకు వివరించారు. ప్రజా సంక్షేమ కోసం రాష్ట్రాలలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలంగాణతో సహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ప్రజాసంక్షేమం కోసం ఈ పథకాలు మేమే అందిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చి అబద్దాలతో డబ్బా ప్రచారం చేసుకుంటున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తమ పథకాలుగా ప్రజలను నమ్మిస్తూ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రతి బిజెపి కార్యకర్త తిప్పి కొట్టాలని ఆయన కోరారు. అంతకుముందు ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకొని కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉపాధి హామీ కూలీలకు అందుతున్న వేతనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ ఇంచార్జ్ కదూరి అచ్చయ్య. జిల్లా ఇంచార్జ్ సూర్వి శ్రీనివాస్. గౌడ్ మండల కో కన్వీనర్ బాలరాజ్ కిసాన్. మోర్చా అధ్యక్షుడు పకీరు రాజేందర్రెడ్డి. ఓ బి సి మోర్చా అధ్యక్షుడు బైరగోని మహేష్ గౌడ్.మాజీ మండల శాఖ అధ్యక్షులు జగ్గర్ల ఆనంద్ గౌడ్, చిమ్ముల రవీందర్ రెడ్డి. బిజెపి పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల గోపాల్. రంగా రామ గౌడ్. బాలకృష్ణ.రవీందర్ రెడ్డి. ప్రవీణ్ రెడ్డి.సాయి. సతీష్ .నరసింహ గౌడ్. కిసాన్ మోర్చా ప్రెసిడెంట్ నరసింహారెడ్డి. భాస్కర్. అంజి.నాయక్ పరమేష్ నాయక్. రమేష్ గౌడ్, జహంగీర్. తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు...,

# స్థానిక సంస్థ ఎన్నికలను వెంటనే నిర్వహించాలి

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 10 ప్రభాతవార్త:*

రిజర్వేషన్ల పేరుతో స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయవద్దని వెంటనే రిజర్వేషన్ల సమస్యను పరిష్కరించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కమిటీ సమావేశంను సిపిఎం సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా దాసరి పాండు పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు జరపక, పాలకవర్గం లేక గ్రామాలలో సమస్యలు పెద్ద ఎత్తున పేర్కపోయాయని వాటిని పట్టించుకుని తీర్చే నాథుడేలేడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రామాలలో డ్రైనేజీ, వీధిలైట్లు, రోడ్లు, ఇతర మోలిక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వంటగ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచడాని త్రీవంగా ఖండిస్తున్నాం అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్పొరేట్ కంపెనీలకు లక్ష కోట్లు రాయితులు ఇస్తూ, ఈ భారాన్ని పేదలపై మోపుతుందని ఆరోపించారు. 2014 సంవత్సరంలో ప్రధాన మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు గ్యాస్ ధర 399 ఉండేదన్ని, ప్రస్తుతం 950 రూపాయలకు



చేరిందన్నారు. గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, టౌన్ కార్యదర్శి రాచమల్లు సత్తయ్య, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, మల్లెల శ్రీశైలం, మర్రిపల్లి మల్లయ్య, ఎరుకల పాపయ్య, ఏపురి బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 10 ప్రభాత వార్త:*


వేసవిలో బాటసారులు, ప్రయాణికుల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున చిన్నారులు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, బీఆరెస్ జిల్లా నాయకులు కోరె భిక్షపతి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు !! కూరెళ్ళ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య యాదవ్, జిల్లా నాయకులు కాంభోజు భాను ప్రకాష్, యాస ఇంద్రారెడ్డి, పారుపల్లి తాజా మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కొడిమాల యాదగిరి గౌడ్, , శ్రీ సాయి సేవ




సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి ్మ, కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, పల్లెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు సామా నరేందర్ రెడ్డి, ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షులు కోరె వెంకన్న, కొండపల్లి అబ్బసాయిలు, గట్టు శంకర్, బీఆరెస్వి మండల సెక్రటరీ జనరల్ గజ్జల్లి మహేష్, దుంప పరుశరాములు, ఏలిమినేటి ఎలెందర్, బీఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్, శిగ మల్లేష్, బొంత విగ్నేష్ పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ మాజీ సర్పంచులు:

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 10 ప్రభాత వార్త:*



మండలంలోని ఉప్పలపహడ్ గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ ఆకుల సరిత భర్త ఆకుల ముత్యం గౌడ్ దశదిన కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ సర్పంచులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సాన ుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, లాగ్గాని రమేష్ గౌడ్, నాయిని నర్సింహారెడ్డి, పెసరు గోపాల్ రెడ్డి, కల్వల అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోత్తోజు యశ్వంత్, బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు బెజ్జనబోయిన మహేష్, నిమ్మనగోటి గణేష్, ఆకుల బాలరాజు, బుర్ర జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## హోమియోపతి వైద్యంను మరింత విస్తృతం చేయాలి

*చౌటుప్పల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*



రాష్ట్రంలో హోమియోపతి వైద్యాన్ని మరింత విస్తృతం చేయాలని తెలం గాణ హోమియో డాక్టర్స్ అసో సియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా॥చినుకని శివప్రసాద్ అన్నారు. ప్రపంచ హోమియో దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 ప్రపంచ హోమ దినోత్సవం యొక్క ఇతివృత్తం అధ్యాయం, అధ్యాపన, అనుసంధానం అంటే విద్యా, సాధన, పరిశోధన అన్నారు. హోమియోపతి చికిత్స అత్యున్నత ఆదర్శమన్నారు. ఆరోగ్యాన్ని వేగంగా సున్నితంగా శాశ్వతంగా పునరుద్దరించడానికి హోమియోపతి అనేది కేవలం వైద్య వ్యవస్థ మాత్రమే కాదు ఇది ఒక జీవన విధానం అన్ని ఆయన ఈ సందర్భంగా హోమియో వైద్యంను కొనియాడారు. నేటి కాలంలో ప్రతి ఒక్కరు హోమియోపతి వైద్యంకు దగ్గర అవుతున్నారని, మంచి ఫలితాలు పొందుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం హోమియోవైద్యంను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు తాను కృషి చేయడం జరుగుతుందన్నారు.

## పేదింటి అమ్మాయి వివాహానికి బియ్యం అందించిన పైళ్ల సోమిరెడ్డి

*మోత్కూర్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త*



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని కాశవాడ గూడానికి చెందిన షేక్ కరింబి, మదర్ అమ్మాయి వివాహానికి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైల సోమిరెడ్డి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మహ్మద్ సమీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి కారుపోతుల వెంకన్న గౌడ్, ఎన్..ఎస్..యు..ఐ మండల అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్,, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అవిశెట్టి కిరణ్ యాదవ్,, ఆలకుంట్ల నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు ప్రారంభం

*గుండాల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :*



మండల పరిధిలో ప్రాథమిక సహకార కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను గురువారం పీఎస్ చైర్మన్ లింగాల బిక్షం ప్రారంభించారు .మండలంలోని తుర్కలశాపురం, మసాన్ పల్లి ,బ్రాహ్మణపల్లి ,సుద్దాల, అనంతారం, మరిపడిగ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు సెంటర్లను ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని ప్రభుత్వ నిర్దేశించిన మద్దతు ధరణి పొందాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్లు పొన్నగాని అంజయ్య, ఎగమాటి విద్యాసాగర్ రెడ్డి, బండారు శ్రీనివాస్,సింగారం ఉప్పలయ్య ,పాలడుగు చిన్న ఐలయ్య, చాడ పెంటమ్మ సీఈఓ వై.నాగయ్య,ఎస్. హనుమంతు, తాండ్ర ప్రదీప్ కుమార్ ,బూడిద సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆకునూరి యాదగిరి మృతి బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటు మాజీ

*గుండాల ,ఏప్రిల్ 10 ప్రభాతవార్త :*



తెలంగాణ ఉద్యమ పోరులో ... గుండాల మండలాన్ని జనగామ జిల్లా నుంచి తిరిగి యాదాద్రి జిల్లాలో విలీనం చేయాలని సాగిన ప్రజా ఉద్యమాల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఆకునూరి యాదగిరి చురుకైన పాత్ర పోషించారని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. .గురువారం ఆమె ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై గురువారం చనిపోయిన ఆకునూరి యాదగిరి మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆమె మృతి ని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకునూరి యాదగిరి మృతి, బిఆర్ఎస్ పార్టీకి తీరంలోటని ఆమె కొనియాడారు . ఈ అంతిమయాత్ర కార్యక్రమంలో యాదాద్రి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి , అఖిల పక్షాల నాయకులు ఎండి ఖలీల్ ,మద్దుల బాల్ రెడ్డి, దుంపల శ్రీనివాస్ ఏలూరి రామ్ రెడ్డి ,సంగి బాల కొమురయ్య అనంతుల గురుమూర్తి ,వల్లాల లింగస్వామి, ఎండి షర్ఫుద్దీన్, ఇమ్మడి దశరథ సినీ గేయ జాతీయ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ ,రచయిత పెండం సత్యనారాయణ, బోయినిహనుమంతు అట్లా రంజిత్ రెడ్డి,ఏర్ర వెంకన్న యాదవ్, కెమెడీ రవికుమార్, బింగి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసంతో స్వయం ఉపాధి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



నిరుద్యోగ యువతకి స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం ద్వారా ఆర్థిక సహాయం చేస్తుందని ఇట్టి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గురువారం సూర్యాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రూ. 50 వేల నుంచి రూ. 4 లక్షల వరకు మంజూరు చేసేందుకు ఏప్రియల్ 14 వరకు ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తులను స్వీకరించటం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు ఆన్ లైన్ లో చేసిన దరఖాస్తుకి ఆధార్, బ్యాంకు అకౌంట్,క్యాస్ట్ సర్టిపికెట్,రవాణా రంగంలో దరఖాస్తు చేసుకున్న వారు లైసెన్స్ లను జత చేసి రూరల్ ప్రాంతానికో చెందిన వారు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అలాగే అర్బన్ ప్రాంతానికో చెందిన వారు మున్సిపాల్టి కార్యాలయంలో తప్పనిసరిగా సమర్పించాలని,దరఖాస్తులని అధికారులు పరిశీలించిన తదుపరి జూన్ 2 వ తేదీన లబ్ధిదారుల జాబితా ప్రకటించటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఇప్పటి వరకు ఎన్ని ధరఖాస్తులు ఏ యూనిట్లకి వచ్చాయని అడగగా సూర్యాపేట రూరల్ మండలంలో డైరీ,రవాణా రంగం, కిరాణం షాప్ లకి ఎక్కువగా వస్తున్నాయని ఇప్పటి వరకు 1600 మంది ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోగా 450 లబ్ధిదారులు మాత్రమే ధరఖాస్తులు ఎంపిడిఓ కార్యాలయంలో సమర్పించారని ఎంపిడిఓ కలెక్టర్ కి వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద నిర్మించే నమూనా ఇంటిని సూర్యాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసి 5 లక్షల వ్యయం తో ఇందిరమ్మ ఇండ్లను ఎలా నిర్మించాలో ఇంటికి ఉపయోగించిన సామాగ్రి, చేసిన ఖర్చుల వివరాలతో కూడిన పట్టికను ఇంటి ముందు ప్రదర్శించి లబ్ధిదారులకి అవగాహన కల్పించటం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ బాలకృష్ణ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ సభను విజయవంతం చేయాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 10*



బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఈ నెల 27న వరంగల్‌లో పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభ నేపథ్యంలో గురువారం నార్కెట్‌పల్లి చిట్యాల మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నార్కట్‌పల్లి లో మాజి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నల్గొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు.ఉద్యమ పార్టీ 25 ఏళ్ల పూర్తిచేసుకున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం అని,తెలంగాణ ప్రజల 60 ఏండ్ల కలను సాకారం చేసింది టిఆర్ఎస్,బీఆర్ఎస్ పార్టీ.ఒకే ఒక్కడిగా మొదలైన కేసీఆర్ తెలంగాణ కోసం తెగించి కొట్లాడారుత్యాగాలు పోరాటాల ద్వారా తెలంగాణను సాధించిన నేత కేసీఆర్ 25 ఏండ్ల పాటు ప్రజల ఆకాంక్షల మేరకు బీఆర్ఎస్ పార్టీ పని చేసిందని,14 ఏండ్ల పాటు తెలంగాణ కోసం కొట్లాడాం,10 ఏండ్ల పాటు కేసీఆర్ నేతృత్వంలో నూతనంగా ఏర్పడిన తెలంగాణను దేశంలోనే నెంబర్ 1 గా నిలిపారుదేశాన్ని తెలంగాణ వైపు చూసేలా చేసిన నాయకుడు. కేసీఆర్‌స్వరాష్ట్ర ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రం అంతా తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రజల అభీష్టం మేరకు పని చేయడం జరిగిందని గుర్తు చేశారు.కేసీఆర్ పదేళ్ల పాలన స్వర్ణయుగంలాతెలంగాణా ప్రజల గుండెల్లో నిలిచిపోతుందని అన్నారు.భవిష్యత్ బిఆర్ఎస్ పార్టీ దే అని అన్నారు.

# జిల్లాను రాష్ట్రంలో ముందు వరుసలో నిలపాలి

## జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

*భువనగిరి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త;*

పోషణ పక్షం కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా విజయవంతం చేసి జిల్లాను రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉంచాలని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన పోషణ పక్షంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాలులో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డితో కలిసి పోషణ పక్షం పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం నుంచి ప్రారంభమైన పోషణ పక్షం ఏప్రిల్ 22 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. షెడ్యూలు ప్రకారం రోజు వారి కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించాలని , కార్యక్రమాల ఫొటోలను డాష్ బోర్డు లో అప్లోడ్ చేయాలని , యాదాద్రి భువనగిరి జిల్లాను రాష్ట్రంలో ముందు వరుసలో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ



కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిలా సంక్షేమ అధికారి నరసింహ రావు , జిల్లా వైద్య శాఖ అధికారి మనోహర్ ,డిపిఓ సునంద , బీసీ, మైనార్టీ వెల్ఫేర్ అధికారులు యాదయ్య , డిపిఆర్ఓ అరుంధతి , జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారులు ,పోషణ అభియాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన

## బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు

*.మాడుగులపల్లి, ఏప్రిల్ 10ప్రభాతవార్త.*



బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు దాన్యం కొనుగోలు కేంద్రాలను, బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా నాయకులు సందర్శించడం జరిగింది, ముఖ్యంగా వడ్లకొనుగోలు కేంద్రాల లో రైతులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నట్టు రైతులు కిసాన్ మోర్చా నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తూకం విషయంలో క్వింటల్ కు రెండున్నర కిలోలు ఎక్కువగా తూకం వేస్తున్న విషయాన్ని నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ధాన్యం కాంట వేయడానికి 20 రోజులు పైగా పడుతుందని రైతులు వివరించారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ నాగం వర్షిత్ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి,కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి పాపయ్య గౌడ్, జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నల్లవెల్లి నిరంజన్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి కన్మత రెడ్డి అశోక్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి, కిసాన్ మోర్చా సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ చలమల్ల సీతారాం రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుండా నవీన్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జవ్వాది సత్యనారాయణ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మండల బీజేపీ అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి, బొమ్మకంటి నర్సింహా పాల్గొన్నారు.

# విద్యతో పాటు విజ్ఞానంశాలలో మేధస్సును పెంచుకోవాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

అందుబాటులో ఉన్న అధునిక సాంకేతికతను వినియోగించుకొని విద్యార్థులు విద్యతో పాటువిజ్ఞానంశాలలో తమ మేధస్సును పెంచుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)అన్నారు. మిర్యాలగూడ మండల వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని కేశవనగర్‌కాలనీలోగల శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఐఎన్‌టిసిఓ సెకండ్ లెవెల్ పరీక్షల్లో జాతీయస్థాయిలో ప్రతిభ కనబర్చిన సందర్భంగా గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అయన పాల్గొని పథకాలతో పాటు నగదు ప్రోత్సాహకాన్ని అందజేసినట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసచారి తెలిపారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలకు చెందిన 133 మంది విద్యార్థులు మంచి ఉత్తీర్ణతో చక్కటి ప్రతిభకనబర్చినట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో జాతీయస్థాయిలో మొదటి బహుమతి సాదించిన సూదిరెడ్డి కనిష్క, వెల్లంకి గౌతమిలకు మెగాగ్రాండ్‌ప్రైజ్, ట్యాబ్‌లను అందజేశారు. అదే విధంగా జ్ఞాయిలో ద్వియతీ బహుమి సాధించిన అబ్దుల్ కలీమ్, డి.కళ్యాణ్, తృతీయబహుమతి సాధించిన బి.ప్రణవి, చతుర్థ బహుమతి సాధించిన కె.కార్తీక్‌రెడ్డి, పంచమ బహుమతి సాధించిన ఏ దాన్విన్, జి.అర్జున్, పి.మోక్షజ్ఞచౌదరిలకు



బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామానికి చెందిన సూదిరెడ్డి కనిష్కరెడ్డితల్లిదండ్రులు శశికళ-శేఖర్‌రెడ్డిలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి-మాధవిలు ప్రత్యేకంగా అభినందించి మిఠాయిలు పంపిణీ చేశారు. పాఠశాల చైర్మన్ మల్లెంపాఇటి శ్రీధర్ అధ్వర్యంలో బహుమతులు అందుకున్న విద్యార్థులను అభినందించారు.శ్రీ విద్య, డిజిఎం సుధీకర్, అర్ఐ సుజిత, జోనల్ కో-అర్డినేటర్ నాగేంద్ర, ఇంచార్జిలు శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన రెవెన్యూ కలెక్టర్ శ్రీనివాస్

*మాడుగులపల్లి, ఏప్రిల్ 10ప్రభాత వార్త*

మండలకేంద్రం లోని ప్రాథమిక సహకార సంఘం (పిఎసిఎస్ )ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు రెవెన్యూ కలెక్టర్ శ్రీనివాస్. రైతులు ధాన్యాన్ని మ్యాచర్ వచేవిదంగా చూసుక ోవాలని,అధికారులు, హమాలీలు తూకంలో తేడాలు లేకుండా చుకోవాలని, కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు అవసరమైన సదుపాయలు కల్పించాలని,కాంటాలు వేసే క్రమంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చుకోవాలని తెలిపారు. అయన వెంట జిల్లా సివిల్ సప్లై డీ ఎమ్ హరీష్, మండల తహసీల్దార్ సురేష్ కుమార్. బోయిన పల్లి రవీందర్ రావ్ రైతులు ఉన్నారు.



# అమెరికాపై కేంద్ర ప్రభుత్వం మౌనం వీడాలి

*గరిడేపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

:భారత్ దేశంతో సహా ప్రపంచ దేశాలపై అమరిక అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న నియంత విధానాలపై కేంద్ర ప్రభుత్వం మోనం వీడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ఆరోపించారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ అమెరికా అధ్యక్షులు గా రెండోసారి ఎన్నికైన అనంతరం డోనాల్డ్ ట్రంప్ పిచ్చివానిగా ప్రవర్తిస్తూ, సామ్రాజ్యవాదం అరాచకపు నియంత విధానాలను అవలంబిస్తూ ప్రపంచ దేశాలను గడగడలాడిస్తున్నారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా డోనాల్డ్ ట్రంప్ విధానాలను వ్యతిరేకిస్తుండగా కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం మాత్రం మోనంగా ఉండటం సరైనది కాదన్నారు. భారత ప్రజల పక్షాన నిలబడి అమెరికా చర్యలను ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు. ట్రంప్ అనుసరిస్తున్న అరాచకకు ఆర్థిక విధానాలపై అన్ని దేశాలు ఖండిస్తూ అతనికి తగిన సమాధానం ఇస్తున్నాయని కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం మాత్రం ఇంతవరకు



నోరు మెదపకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అమెరికా దేశం ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలపై ఆ దేశానికి దీటుగా జవాబు ఇస్తున్న చైనాదేశపు పద్ధతిని అందరం బలపరచాలని కోరారు. అమెరికా ఆర్థిక నియంత విధానాలపై కర్ర పెత్తనంపై మన దేశ విధానాన్ని కూడా తెలిపి అమెరికా దేశానికి కనువిప్పు కలిగించాలని ఆయన కోరారు. ఎన్నో ఆశలతో అమెరికాకు చదువు కోసం వెళ్ళిన భారత విద్యార్థులను ఇతర ప్రపంచ దేశాల విద్యార్థులను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నటువంటి ట్రంపు చర్యలను ప్రపంచంలోని ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. మన దేశం నుంచి అమెరికాకు వెళ్లిన లక్షల మంది విద్యార్థులు లక్షల రూపాయల ఖర్చుపెట్టి వారి తల్లిదండ్రులు అమెరికా పంపారని వారిని ఏదో ఒక సాకుతో వారి సొంతదేశాలకు పంపించాలని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. కుట్రతో అనేక చట్టాలను తీసుకొచ్చి పిల్లలను వారి తల్లిదండ్రులను భయభ్రాంతులకు ట్రంకు గురి చేయడం ఘోరమన్నారు. అటువంటి విద్యార్థుల పక్షాన భారత ప్రభుత్వం నిలబడి కొట్లాడి అమెరికాకు తగిన జవాబు ఇవ్వాలని కోరారు. అమెరికాను చూసి భయపడాల్సిన అవసరం లేదని ట్రంప్ విధానాలను ఈ సందేహంగా ఖండించాలని కోరారు. అమెరికాలోని మేధావులు సనేటర్లు తుపార్టు ఆ దేశస్థులే ట్రంపు నియంత ప్రోగ్రాంలో ఖండిస్తుంటే మన పాలకుల నోరు ఎత్తకపోవడం సరైనది కాదన్నారు. వెంటనే భారత ప్రభుత్వం కూడా అమెరికా దుశ్చర్యలను ఖండించి భారతదేశం నుంచి అమెరికా వెళ్ళిన విద్యార్థుల తరఫున నిలబడి వారికి ధైర్యం, రక్షణ కల్పించాల్సిన బాధ్యతను పాలకులు గుర్తించాలని ఆయన కోరారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వండి లేదా సర్వీస్ లోనే కొనసాగించండి

*అనంతగిరి ఏప్రిల్ 10 ప్రభాత వార్త:*

నెలలో రిటైర్డ్ అయ్యే ఓ ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వానికి తన గోడును వెళ్లగొచ్చుకున్నాడు. తన మాటల్లో చెప్పలేని ఉపాధ్యాయుల గాథ గత ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల పేరిట రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా పదవీకాలం మూడు సంవత్సరాలు 58 నుండి 61 సంవత్సరాలకు పెంచింది. అలా పెంచడం వల్ల 2024 మార్చి తర్వాత నుండి రిటైర్మెంట్స్ ప్రారంభమైనవి. 2024 సంవత్సరంలో 8,000 మంది రిటైర్ అయ్యారు. వారికి ఇంతవరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేదు. చాలామంది రిటైర్ అయిన వాళ్ళు బెనిఫిట్స్ కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ 2025 సంవత్సరంలో మరో 9600 మంది దాకా రిటైర్ కానున్నారు. రిటైర్ అయిన ఉద్యోగుల యొక్క పెన్షన్ కాగితాలలో 2028 లోపు బెనిఫిట్స్ ఇవ్వబడతాయి అనే విధంగా ఇవ్వడం జరుగుతుంది. ఇప్పటికే 10 పదివేల కోట్లకి పైగా బెనిఫిట్స్ ఇవ్వాల్సి ఉంది. 2028 నాటికి సుమారుగా 50వేల మంది ఉద్యోగులు పదవి విరమణ చేయనున్నారు. వీరందరికీ అదే సమయంలో బెనిఫిట్స్ ఇవ్వాలంటే సుమారు 25 వేల నుండి 30 వేల కోట్ల రూపాయల వరకు చెల్లించవలసి ఉంటుంది. నానాటికి ఆర్థిక భారం పెరుగుతున్న పరిస్థితులలో చెల్లింపులు చాలా ఇబ్బందిగా





ఉంటాయి. ప్రభుత్వం ఇప్పటికైనా ఎప్పుడు రిటైర్ అయిన ఉద్యోగులకు అప్పుడే బెనిఫిట్స్ చెల్లిస్తున్నట్లయితే కొంతవరకు ఆర్థిక భారం పెరగకుండా ఉంటుంది. బెనిఫిట్స్ ఇవ్వకుండా ఉన్నట్లయితే నానాటికి ఇంకా ఆర్థిక భారం పెరిగి ప్రభుత్వానికి క్లిష్ట పరిస్థితి ఏర్పడుతుంది.. 2025 సంవత్సరం చివరినాటికి రిటైర్ అయ్యే వారికే 13 వేల కోట్లకు పైగా బెనిఫిట్స్ ఇవ్వాల్సి ఉంటుంది. ముందు ముందు ఇవి ఇంకా పెరుగుతూ ప్రభుత్వానికి ఆర్థిక భారం పెరుగుతుంది. రిటైర్మెంట్ బెనిఫిట్స్ వస్తాయని ఆశతో ఉద్యోగులు ఇండ్లు కట్టుకొని, పిల్లల పెళ్లిళ్లు చేసి అప్పుల పాలై రిటైర్ అవుతున్న వారు చాలామంది ఉన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ వస్తే వాటితో అప్పులు తీర్చుకొని వచ్చే పెన్షన్తో ప్రశాంతంగా జీవితాన్ని గడపవచ్చని ఆశపడ్డ రిటైర్డ్ ఉద్యోగులకు నిరాశ మిగులుతుంది. ఇప్పటికే ఆర్థిక భారాన్ని తట్టుకోలేని కొందరు చనిపోతున్నారు .ఖమ్మం జిల్లాలో చనిపోయిన ప్రధానోపాధ్యాయుడు దానికి ఒక ఉదాహరణ.. ఇల్లు కట్టుకొని అప్పులు చేసి బెనిఫిట్స్ కోసం ఎదురు చూసి అవి రాక అనారోగ్యం పాలై మరణించడం జరిగింది. ఇలా ఇంకొందరు ప్రాణాలు పోకముందే ప్రభుత్వం రిటైర్డ్ అయిన ఉద్యోగులకు వెంటనే బెనిఫిట్స్ ఇవ్వాలి. 60 సంవత్సరాల వయసులో బిపి, షుగర్ ఇంకా ఎన్నో వ్యాధులకు గురయ్యేవారు ఉంటారు. అలాంటి వారి పరిస్థితి చాలా దారుణంగా ఉంటుంది .రిటైర్ అయిన ఉద్యోగికి వచ్చే పెన్షన్ తను రిటైర్ అయ్యే నాటికి తీసుకునే జీతం లో కేవలం 30 శాతం మాత్రమే ఉంటుంది. ఆ పెన్షన్తో తన యొక్క గృహ రుణము లాంటి వాటికి ఇనిస్టాల్మెంట్స్ కట్టడానికి సరిపోతుంది. అందువలన తన యొక్క జీవ్నన గడ్డు పరిస్థితులలో గడపవలసి వస్తుంది. ఆ పరిస్థితులను ఆలోచించి ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వాలి. మాకు వచ్చే పెన్షన్తో మా అప్పులు వాటి ఇన్స్టాల్మెంట్స్ కట్టడానికే సరిపోతుంది. అందువలన మా బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలి లేదా బెనిఫిట్స్ ఇచ్చేంతవరకు మమ్ములను సర్వీసులోనే కొనసాగించండి అనీ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాము.

# విద్యార్థినులకు స్వీయ ఆత్మరక్షణపై అవగాహన కార్యక్రమం

*అనంతగిరి ఏప్రిల్ 10 ప్రభాత వార్త:*

ప్రస్తుత సామాజిక పరిస్థితుల్లో బాలికలు, మహిళలందరూ స్వీయ రక్షణ పద్ధతులపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని శాంతినగర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సిహెచ్ వి పురుషోత్తమరావు ఉద్బోధించారు. గురువారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో గల పాఠశాలలో స్వీయ రక్షణలో భాగంగా ప్రభుత్వ పాఠశాలకు చెందిన బాలికలకు నెల రోజుల పాటు కరాటేలో శిక్షణ ఇవ్వగా వారు. ఈ సందర్భంగా ఆహుతుల ముందు పెంకులు పగులగొట్టి, విన్యాసాలను అలవోకగా ప్రదర్శిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం కాంప్లెక్స్ మాస్టర్ పురుషోత్తమరావు



మాట్లాడుతూ జీవితంలో ధైర్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. బాలికలు, యువతులకు స్వీయ ఆత్మరక్షణ అవసరం అని గుర్తించిన ప్రభుత్వం, ఆయా పాఠశాలల్లో సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులను ఏర్పాటు చేసిందని, నెల రోజుల పాటు శిక్షణ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని అన్నారు. బాలికలు, మహిళలు శారీరకంగా, మానసికంగా దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని, అప్పుడే ఎలాంటి సవాళ్లనైనా ధైర్యంగా ఎదుర్కోగలుగుతారని అన్నారు. మహిళలు, బాలికల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలు అమలు చేస్తున్నాయని, వాటి పట్ల అవగాహన ఏర్పర్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సెల్ఫ్ డిఫెన్స్ శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటాలు



*నేరేడుచర్ల ఏప్రిల్ 10 ప్రభాత వార్త*

క్తేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల పై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలను ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. గురువారం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ. విద్యా రంగానికి బడ్జెట్ కేటాయించడంలో అభివృద్ధి పరచటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో నిరక్ష ్యల్ల వహిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు సంవత్సరాల నుండి 4,500 కోట్ల రూపాయల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. సంక్షేమ వసతి గృహాలకు గురుకులాలకు పక్కా భవనాలు లేవని , మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల కాకపోవడం విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించి , ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను యూనివర్సి టీలలో ప్రొఫెసర్ అసిస్టెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ల పోస్టులను తక్షణమే భర్తీ చేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ నేరేడుచర్లమండల నూతన కమిటీఎన్నిఅనంతరం ఎస్ఎఫ్ఐ నేరేడుచర్ల మండల నూతన కమిటీని 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్. వర్షిత్, పోలె బోయిన జశ్వంత్, కమిటీ సభ్యులుగా నిమ్మల గణేష్, కమల్, సాయి పవన్, రాహుల్, రేవంత్, సైదా శివ, శ్రీరామ్ అజయ్, అభి, తదితరులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్, చిగుర్ల రాజు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో ప్రారంభమైన అంకమ్మ జాతర



*తల్లాడ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో గురువారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యేశ్వర శర్మ పూజా కార్యక్రమాలతో అంకమ్మ జాతర ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలంతా



ఆలయ ప్రాంగణానికి చేరుకుని మంగళ తోరణాలు కట్టారు. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహావాచనం, అమ్మవారికి అభిషేకం, చీరే సారలతో మొక్కలు తీర్చుట, అమ్మవార్లను ఊరేగింపుకు సిద్ధం చేయుట తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చైర్మన్, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు దంపతులు, మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, దొడ్డా చిన్న శ్రీనివాసరావు, దిరిశాల వెంకటయ్య, శ్రీనివాసరావు, భూమా ప్రసాద్, యంద్రాతి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్. భవిష్యత్తు మనదే.

*నార్కట్ పల్లి ,ఏప్రిల్ 10 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రజల కల సాకారం చేసింది తెలంగాణ సాధించింది కేసీఆర్ అని, ప్రజల ఆకాంక్ష అభివృద్ధి బీఆర్ఎస్ కే సాధ్యమని మాజీ జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. గురువారం నార్కట్ పల్లి ,చిట్యాల మండలాల ముఖ్య బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈనెల



27న వరంగల్లో జరిగే బి ఆర్ ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు, నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని, తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పోరాటం, పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమం, ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారుకోరారు. త్యాగాలు పోరాటాల ద్వారా తెలంగాణ సాధించిన కేసీఆర్ దేనిని ,25 ఏళ్ల పాటు ప్రజల ఆకాంక్ష మేరకు బీఆర్ఎస్ కేసీఆర్ కృషి చేశారని పేర్కొన్నారు .ప్రతి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి మరువలేనిదని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం మహిళ రంగానికి ప్రాధాన్యత కల్పించిన ఘనత మన కేసీఆర్ దేనని తెలిపారు .బిఆర్ఎస్ రజితోత్సవ బహిరంగ సభను స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచులు బండ రాంరెడ్డి, కర్నాటి ఉపేందర్, అలుగుబెల్లి సత్తిరెడ్డి, యానాల అశోక్ రెడ్డి, ఎడమ శేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు మేకల రాజిరెడ్డి, దుబ్బాక శ్రీధర్, చిరుమర్తి యాదయ్య, దోసపాటి విష్ణుమూర్తి, బొబ్బలి మల్లేశం, పనస వెంకటయ్య, కట్టంగూరు సత్తయ్య గౌడ్, బొబ్బలి దేవేందర్, మంద సుధాకర్, ఈద నరసింహ, జినుకల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు .

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

### బీజేపీ మండల అధ్యక్షుడు పీకె వెంకన్న

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :*

గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు పీకె వెంకన్న అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, సుంకెనపల్లి, వెలిమినేడు, బొంగోనిచెర్వు, పిట్టంపల్లి, పేరేపల్లి, ఏపూర్ గ్రామాల్లో ఆపార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం గావ్ ఛలో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గుండ్రాంపల్లిలో ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించి, ర్యాలీ చేపట్టారు. స్థానిక దేవాలయం ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంను, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయా గ్రామాల్లో పలు సమస్యలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బూత్ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పీక వెంకన్న, నకిరేకల్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మైళ్ల నరసింహ, మండల మాజీ అధ్యక్షుడు పొట్లపల్లి నరసింహ, మాజీ ప్రధానకార్యదర్శి బొడిగె లక్ష్మయ్య గౌడ్, బీజేవైఎం నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ గరిషె నరేష్, బూత్ అధ్యక్షులు, నాయకులు మైళ్ల పరమేష్, ఆకుల వెంకన్న, నర్రా గోపాల్ రెడ్డి, పున్న విష్ణు, నీల నరసింహ, బుంగ రాజేందర్, చెన్నోజు సాయికిరణ్ చారి, మురాల తిరుమలేష్, కోటేష, కళ్లెం రమేష్, గరిషె ఎల్లయ్య, దోర్నాల వినోద్, గరిషె నర్సింహా, మైళ్ల సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కులంపేరుతో దూషించిన వ్యక్తికి ఆరు నెలల జైలుశిక్ష

*కట్టంగూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

2018 సెప్టెంబర్ 17న, గార్లబాయి గూడెం గ్రామానికి చెందిన ఒక బేడ బుడిగ జంగం కులానికి చెందిన వ్యక్తి భూమిలోకి అక్రమముగా ప్రవేశించి, కులము పేరుతో తిట్టిన విషయములో నమోదైన కేసులో నిందితునికి 6 నెలలు జైలుశిక్ష, రూ. 3వేల జరిమాన విధిస్తూ నల్లగొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు జడ్జి యన్.రోజా రమణి గురువారం తీర్పునిచ్చినట్లు కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ తెలిపారు. ఈ కోర్టు తీర్పుకు సంబంధించి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, 2018 సెప్టెంబర్ 17వతేదీన, గార్లబాయి గూడెం గ్రామానికి పాల్వాయి రామ్ రెడ్డి అను అతడు అదే గ్రామానికి చెందిన ఒక బేడ బుడిగ జంగం కులానికి చెందిన వ్యక్తి భూమిలోకి అక్రమముగా ప్రవేశించి, కులము పేరుతో తిట్టిన విషయములో, అప్పటి ఎఎస్ఐ యస్.వెంకన్న కేసు నమోదు చేయగా, అప్పటి నల్లగొండ డీఎస్పీ యస్.సుధాకర్ దర్యాప్తు చేయగా, తదుపరి డిఎస్పీ ఎ.గంగారాం అంతిమ నివేదికను కోర్టులో ఫైల్ చేసినారు. కేసు విచారణ ఆనంతరము ఈ రోజు నేరస్తుడు అయిన పాల్వాయి రామ్ రెడ్డి, అను అతనికి 6 నెలల జైల్ శిక్ష రూ. 3వేల జరిమానా విదించినారు. కేసు విచారణ కు ప్రస్తుత డిఎస్పీ, కె. శివరాంరెడ్డి, శాలిగౌరారం సిఐ కె. కొండల్ రెడ్డి, యస్.ఐ యం.రవీందర్, కోర్టు పిసి, ఆర్. నాగరాజు, లైసన్ ఆఫీసర్ హెచ్.సి. నరేందర్ సహకరించించగా ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పిపి అఖిల వాదించారు.

## నెలరోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

### యస్.ఐ. ఎం.రవీందర్

*కట్టంగూర్, ఏప్రిల్ 10, ప్రభాతవా*

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్1861 అమలులో ఉంటుందని కట్టంగూర్ యస్.ఐ. యం.రవీందర్ గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ అధికారుల ముందస్తు అనుమతి లేనిదే ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు,సమావేశాలు నిర్వహిం చరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడద న్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా యస్.ఐ. సూచించారు. ఈనిషేధ ఉత్తర్వులను చట్టాన్ని ఉల్లంఘించి, ఎవరైనా వినియోగిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## పోషకాహారంతోనే ఆరోగ్య పరిరక్ష

### ఏసీడీపీవో వెంకటమ్మ

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :*

గర్భిణులు బాలింతలు, చిన్నారులు పోషకాహారం తప్పనిసరిగా తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఏసీడీపీవో వెంకటమ్మ అన్నారు. పోషణ పక్షోత్సవాలను పురస్కరించుకుని గురువారం చిట్యాల మండలం వెలిమినేడు, బొంగోనిచెర్వు గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులు, చిన్నారుల తల్లులకు పిల్లల ఎదుగుదలకు తీసుకోవాలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వెలిమినేడులో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మొదటి వెయ్యి రోజులు పిల్లల ఎదుగుదలకు ఎంతో ప్రాధాన్యత ఉందని, వారికి ఎలాంటి మానసిక, శారీరక సమస్యలు ఎదురుకాకుండా ఉండేందుకు సరైన పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఆయా కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు పూలు, పండ్లు మొదలైనవి అందజేసి గాజులు తొడిగి సామూహిక సీమంతాలు నిర్భహించి ఆశీర్వదించారు. ఆరునెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. 6 నెలల వయసులోపు చిన్నారులకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలనీ, 6 నెలల వయసు దాటిన వారికి అదనపు ఆహారం, అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం ఇవ్వాల్సి ఉంటుందని సూచించారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది విక్రమ్, నాగమణి, అంగన్వాడీ టీచర్లు రేణుక, అండాలు, పద్మ, ధనలక్ష్మి, యాదమ్మ, ఆయాలు తదితరులు



## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నర్రా వినోద మోహన్ రెడ్డి

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :*

గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ



చైర్పర్సన్ నర్రా వినోద మోహన్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని వెంబావి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు దాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అన్నారు. రైతులు, నిర్వాహకులు ప్రభుత్వం నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, కాంగ్రెస్ నాయకులు అద్దెల లింగారెడ్డి, మాజీ సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలపై ఓ కన్నేసి ఉంచండి.. వారి ప్రాణాలు కాపాడండి..

### తల్లిదండ్రులకు ఎసిపి శ్రీనివాస్‌జీ విజ్ఞప్తి..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

వేసవికాలం వచ్చేసింది.. పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు వచ్చాయి. పిల్లలు ఇళ్లకు చేరుకుంటున్నారు. వేసవిలో గ్రామాల్లో ఎన్నో సరదాలు ఉంటాయి. అందులో ముఖ్యంగా జీవితంలో ప్రతి వ్యక్తికి ఈత నేర్చుకోవడం అన్నది.. అత్యంత ముఖ్యం. పెద్దలు పిల్లల వెంట లేకుండా పిల్లలను చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు, బావుల వద్దకు ఈత కొట్టడానికి వెళ్లనివ్వకండి. అత్యవసరం అనుకుంటే వారి వెంట తల్లిదండ్రులు, ఇంటి పెద్దలు వెళ్లి, ఈత నేర్చుకోవడానికి సంబంధించినటువంటి సురక్షితమైన ట్యూబులు, ఆనగపుకాయ బుర్రలు, ఇతత్ర నీటిలో తేలియాడే వాటిని తీసుకెళ్లి, అరగంటో.. గంటో.. ఈత నేర్పించండి కానీ, పిల్లలను చెరువుల వైపు వెళ్లనివ్వకూడదని హుజురాబాద్ డివిజన్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ సిహెచ్ శ్రీనివాస్‌జీ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసారు. వేసవి తాపం తీర్చుకోవడానికి పూర్తి స్థాయిలో ఈత వచ్చినవాళ్లు ఒంటిలో శక్తి ఉన్న వాళ్లు, మాత్రమే నీటి వద్దకు వెళ్లాలని, నీటిలో ఈత రాని వారు ఎట్టి పరిస్థితుల్లో బావుల వద్దకు వెళ్లవద్దని, ఈ సరదా మాటున ప్రమాదం పొంచిఉన్నదని ఎసిపి శ్రీనివాస్‌జీ తలిదండ్రులకు వివరించారు. ఈత రాదన్న విషయాన్ని గ్రహించి, నీటిలో దిగడం వల్ల చాలా వరకు ప్రతియేట పిల్లలు, యువకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఎసిపి ఆవేదన వ్యక్తం చేసారు. వేసవి కాలంలో ఇంటికి వచ్చిన పిల్లలపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తగు సూచనలు చేస్తూ, వారి పట్ల ఓ కన్నేసి ఉంచాలని ఆయన కోరారు. ఇది ఇలా ఉండగా, మైనర్‌లైన పిల్లలకు మోటర్ డ్రైవింగ్ వచ్చిన పిల్లలకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలను ఎట్టిపరిస్థితుల్లో వారి చేతికి ఇవ్వరాదని, ఎక్కడైన మైనర్ పిల్లలు డివిజన్ పరిధిలో వాహనాలు నడిపినట్లు పోలీస్ యంత్రాంగం దృష్టికి వస్తే.. మోటర్ వాహనాలను సీజ్ చేసి, తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని ఎసిపి శ్రీనివాస్‌జీ హెచ్చరించారు. ద్విచక్ర వాహనంపై ఇద్దరి కంటే ఎక్కువ త్రిబుల్ సవారీ వెళ్లే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ద్విచక్రవాహన దారులు విధిగా హెల్మెట్ వాడాలని ఎసిపి శ్రీనివాస్‌జీ విజ్ఞపినత చేసారు.

